జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు



విశాలాంధ్ర -తిరుపతి :రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఎక్సైజ్ మరియు జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు కె. నారాయణ స్వామి , రాష్ట్ర విద్యుత్తు, అటవీ భూగర్భ గనుల శాఖామాత్యులు పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి,రాష్ట్ర పర్యాటక, యువ జన క్రీడా శాఖామాత్యులు శ్రీమతి ఆర్.కె. రోజా, కలెక్టర్, ఎస్పీ, జెసి తిరుపతి,13 జనవరి24: సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో, భోగ భాగ్యా లతో, సిరి సంపదలతో తులతూగాలని, సంక్రాంతి, కనుమ పండుగలను ఆనందంగా జరుపుకోవాలని గౌ.రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, ఎక్సైజ్ మరియు జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు కె.నారాయణ స్వామి ,రాష్ట్ర విద్యుత్తు, అటవీ భూగర్భ గనుల శాఖామాత్యులు పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి మరియు గౌ.రాష్ట్ర పర్యాటక, యువజన క్రీడా శాఖామాత్యులు శ్రీమతి ఆర్.కె. రోజా చిత్తూరు తిరుపతి గౌ. ఎంపీ లు రెడ్డప్ప, మద్దిల గురుమూర్తి, గౌ. జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ కె.వెం కటరమణా రెడ్డి, ఎస్.పి పరమేశ్వర్ రెడ్డి, జిల్లాకు చెందిన గౌ. శాసన మండలి సభ్యులు, గౌ. శాసన సభ్యులు, జే.సి శుభం బన్సల్, డి ఆర్ ఓ పెంచల కిషోర్ తదితరులు ఆదివారం ఒక ప్రకటనలో పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడాన్ని మకర సంక్రమణము అంటారని, ఈ మకర సంక్రాంతి, కనుమ పండుగలను ప్రజలందరూ సహృద్భావ వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని, అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లేలా భగవంతుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షిస్తున్నామని వారు ఆ ప్రకటనలో తెలిపారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

సోమవారం 15 జనవరి 2024 8పేజీలు

భూ యజమాన్యం హక్కుల చట్టం

రద్దు చేయాలి

---- సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు డిమాండ్ ----

విశాలాంధ్ర –చిత్తూరు: కార్పొరేట్ శక్తులు కనుకూలంగా రైతులు సామాన్య ప్రజలకు వ్యతిరేకంగా ఉన్న భూ యాజమాన్య చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నూతనంగా ప్రవేసి పెట్టిన భూ యాజమాన్య చట్టాని రద్దు చేయాలని కొరుతూ సీపీఐ చిత్తూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో అదివారము స్థానిక పి హెచ్ వాడ వద్ద బోగి మంటల్లో రైతాంగానికి నష్టం కలిగించే చట్టం ప్రతులను సీపీఐ నగర కార్యదర్శి వి సి గోపీనాథ్ ఆధ్వర్యంలో నాయకులు దగ్ధం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్. నాగరాజు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ సంస్కరణల చట్టం భూ కబ్జాదారులుకు, కార్పొరేట్ వ్యక్తులకు ,అధికార పార్టీ నాయకులకు అనుకూలంగా వుందని విమర్శించారు .న్యాయ స్థానాల్లో భూ వివాదాలు పెరిగిపోతున్నయానీ అనే సాకుతో రాజ్యాంగం విరుద్ధమైన చట్టన్ని తీసుకురావడం దుర్మార్గం అన్నారు .ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .కేంద్రంలో, రాష్ట్రంలో ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు చేపడుతున్న మోడీ , జగన్ ప్రభుత్వాలకు వచ్చే ఎన్నికల్లో రైతులు, ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు వి సి గోపీనాథ్, కే.మని, దాసరి చంద్ర, విజయ గౌరీ , జమీలబి, బి, . కుమారి,పి.రఘు, వి.కోమల, ఎన్.చిట్టెమ్మ, ప్రసాదు ,కుట్టి తదితరులు పాల్గున్నారు.

భోగిమంటల్లో నోటీసులు దగ్ధం

----- 34 వ రోజు కొనసాగిన అంగన్వాడీల సమ్మె -----

విశాలాంధ్ర –చిత్తూరు: రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె 34 రోజుకి చేరింది. చిత్తూరు జిల్లాలో కుప్పం నుండి నగరి వరకు అన్ని ప్రాజెక్టు కార్యాలయం శిబిరాలు వద్ద భోగి పండుగ రోజు భోగిమంట వేసి నోటీసులను దగ్ధం చేసి గొబ్బెమ్మలు పెట్టి పాటలు పాడారు . ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు, యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లలిత, జిల్లా కార్యదర్శి షకీలా, జిల్లా ఉపాధ్యక్షురాలు మమత, పంచవర్ణ , శ్యామల పద్మ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు పెట్టిన అలుపెరుగని పోరాటం చేస్తున్న అంగన్వాడీలకు భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబం మొత్తం ఆనందంగా భోగి పండుగ చేసుకోవాల్సిన సందర్భంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వలన శిబిరాల వద్ద అంగన్వాడీలు భోగి పండుగ చేసుకోవలసిన దుర్భిక్ష పరిస్థితికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. సంక్రాంతి, కనుమలు కూడా శిబిరాల వద్ద చేసుకుంటామని అప్పటికైనా ప్రభుత్వానికి సిగ్గు రావాలని తెలిపారు. లక్ష పదివేల మంది మహిళలు రోడ్ల మీదే పండుగలు చేసుకుంటుంటే ముఖ్యమంత్రి కుటుంబం మాత్రం పండగ సంబరాల్లో మునిగితేలుతున్నారు. ఒక్కసారి ఛాన్స్ ఇవ్వండి అని అడిగినందుకు మాకు తగిన బుద్ధి చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలో ఉన్న తెలుగు వారందరూ కుటుంబం మొత్తం ఆనందంగా జరుపుకునే పండుగను అంగన్వాడీల కుటుంబాలను మాత్రం వీధులు పాలు చేసిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని తెలిపారు. సెలవు రోజుల్లో బంధువులు ఇళ్లకు వచ్చి ఆనందంగా గడిపే సమయంలో కూడా ఆనందం లేకుండా చేసిన పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వానిదే. ఇప్పటికైనా పోరాటం ఉధృతం కాకముందే ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమాలలో ఆయా ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న అంగన్వాడీలు భోగి మంటలు వేసి ముగ్గుల రూపంలో సమస్యలు తెలియజేసి పోరాటాన్ని కొనసాగించారు.

విచ్చలవిడిగా బెల్ట్ దందా

---- విసుగు చెందుతున్న మహిళలు ----

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: గ్రామీణ ప్రాంతాలలో బెల్ట్ షాపుల దందా యథేచ్ఛగా కొనసాగుతున్నదని ఆదివారం కంచన పుత్తూరు గ్రామంలో మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలో మారుమూల గ్రామాలలో విచ్చలవిడిగా బెల్టు దందా జోరుగా సాగుతున్నది. కాలనీల్లో సైతం

2లో

రంకెలేసిన కోడెగిత్తలు

ఉరకలేసిన యువత - అనుప్పల్లిలో జల్లికట్టు

సంక్రాంతి పండుగ వాతావరణం తలపించేలా జన సందోహం

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : రామచంద్రాపురం మండలంలోని అనుప్పల్లి లో సంక్రాంతి పండుగ సందర్భంగా అటహాసంగా జల్లిక ట్టు వేడుకలు జరుపుకున్నారు వీక్షించేందుకు చుట్టూ ప్రక్కల ఉన్న చిత్తూరు జిల్లాలోని వెదురు కుప్పం, కె నగరం, తిరుపతి జిల్లాలోని చంద్రగిరి, తిరుపతి రూరల్ మండలాల నుంచి యువత, ప్రజలు భారీగా తరలివచ్చారు ముందుగా పశువులను దొడ్లో తోలి కొమ్ములకు రంగులు దిద్ది తమ అభిమాన సినీ రాజకీయ నాయకుల ఫొటోలు పలకలు కట్టి అలంకరణ చేసి జనాల మధ్య వాయిద్యాలు వాయిస్తూ తరమడంతో కొమ్ములు తిరిగిన కోడిగిత్తలను నివారించేందుకు.పోటా పోటీగా యువత, ఉరకలేసే ఉత్సాహంతో కోడిగిత్తల జోరుకు కళ్లెం వేసేందుకు ప్రయత్నం చేసిన కుర్రాళ్ళు కోడిగిత్తలు ఏ తులో కొంతమంది స్వల్పంగా గాయపడగా మరికొందరు చేతి కందిన పలకలతో సంబరాలు చేసుకున్నారు ఎగసడికోడిగిత్తల కొమ్ములకు కట్టిన పలకలు, అభిమానుల ఫోటోలు రాజకీయ నాయకుల ఫోటోలు ప్రైజ్ మనీ గెలుచుకోవడానికి ఉరకలేస్తూ ఉత్సాహంగా కోడిగిత్తలపైకి యువత ఎగబడ్డడం పండుగ వాతావరణం

తలపించేలా జల్లికట్టు ఉత్సవం జరిగింది ఈ జల్లికట్టుతో గ్రామం మొత్తం ఏ వీధి చూసినా ఇసుక వేస్తే రాలని జనాల మధ్య పశువుల పరుస పందాలు కోలాహలంగా జరిగాయి ఎస్ ఐ గిరిబాబు తమ సిబ్బందితో కలిసి ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పర్యవేక్షణలో జల్లికట్టు ఉత్సవాలు నిర్వహించారు.

బెల్ట్ దందా

(మొదటి పేజీ తరువాయి) నడుస్తోంది.ఇదంతా వైన్ షాపుల కనుసన్నల్లోనే జరుగుతుందనే ఆరోపణలు వినవస్తున్నా యి .మండల పరిధిలోని గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా వైన్ షాపులు లిక్కరు దందాను కొనసాగించేందుకు బెల్ట్ షాపులను వారే ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తుంది. వైన్ షాపులు సరుకు చేరవేస్తూ దానిపై కమీషన్లు ఇస్తూ కొత్త తరహాలో బెల్ట్ షాపులను నిర్వహిస్తున్నట్లు ప్రచారంలో ఉంది. గ్రామాలలో కిరాణా షాపులలో యదేచ్ఛగా మద్యం విక్రయాలు నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్నాయి. కంచన పుత్తూరు గ్రామంలో మూడు బెల్ట్ షాపులు నిర్వహించడంతో ప్రక్క గ్రామాలైన కరకంబట్టు,కుక్కం బాకం, నేరిణి కండ్రిగ గ్రామాల వారు ఇతర ప్రాంతాలకు చెందిన మందుబాబులు ఇక్కడికి వచ్చి మద్యం సేవించడంతో గ్రామములో ప్రశాంతత కరువైందని మహిళలు వాపోయారు, బెల్ట్ షాపు నియంత్రించాల్సిన ఎక్సైజ్ ,పోలీస్ శాఖ వారు చూచి చూడనట్లు వ్యవహరించడంతో గ్రామంలో కొత్త వ్యక్తులతో గ్రామంలో అలజడి చోటుచేసుకుంటున్నదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సంబంధిత శాఖ వారు ఇప్పటికైనా స్పందించి కంచనపుత్తూ గ్రామంలో నిర్వహిస్తున్న బెల్ట్ షాపులు నియంత్రించాలని గ్రామస్తులు కోరుతున్నారు

కందూరులో వికసిత భారతసంకల్ప యాత్ర

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లోని కందూరు లో వికసిత భారత సంకల్ప యాత్ర ను కో ఆర్డినేటర్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా సర్పంచ్ మసూద్ ,ఎం.పి.పి.ఈశ్వరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం బడుగుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. అందులో పేదల కోసం ఆయుష్మాన్ భవ పథకం లోభాగంగా 5 లక్షల రూపాయల వరకు వైద్య సేవలు దేశం లో ఎక్కడైనా ఉచితంగా చికిత్స ను పొందవచ్చు అని తెలిపారు. అదే విధంగా పి.ఎం.అవాస్ యోజన కింద గృహ నిర్మాణం లో రాష్ట్ర ప్రభుత్వం తో సమన్వయం చేసుకుంటూ సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇంకా దేశంలో 17 రకాలైన సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలియజేసారు. ప్రచార వాహనం లో ఏర్పాటు చేసిన టి.వి.ద్వారా ప్రజల కు కేంద్రం అమలు చేస్తున్న కార్యక్రమాల ను ప్రసారంచేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జీవోలను దగ్ధం చేసిన టిడిపి

విశాలాంధ్ర -చిత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం గత ఐదు సంవత్సరాలుగా ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రజా వ్యతిరేక జీవోలను టిడిపి నేతలు దగ్ధం చేశారు. ఆదివారం చిత్తూరు లోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తెచ్చిన ప్రజా వ్యతిరేక జీవోలను భోగి మంటల్లో వేసి దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ మేయర్ కటారి హేమలత ,దేశం

ఘనంగా మాజీ ఎమ్మెల్యే బి.ఆర్ దొరస్వామి నాయుడు వర్ధంతి

విశాలాంధ్ర - కుప్పం : కుప్పం బస్ స్టాండ్ కూడలిలో బి.ఆర్.డి అభిమానులు మాజీ ఎమ్మెల్యే దొరస్వామి నాయుడు 24వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. దొరస్వామి నాయుడు డా. సురేష్ బాబు దొరస్వామి నాయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం పలువురు రాజకీయ నేతలు కుప్పం పట్టణం లో దొరస్వామి నాయుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు గురించి గుర్తు చేసుకున్నారు. అనంతరం అన్నా క్యాంటీన్ లో అన్నదానం చేశారు. పేదలకు దుప్పట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నేతలు, బి.ఆర్.డి అభిమానులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ఇద్దరు అంతరాష్ట్ర ద్విచక్ర వాహనాల దొంగల అరెస్టు

సుమారు 20 లక్షల విలువ చేసే 22 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

విశాలాంధ్ర - వి. కోట: మండల పోలీసులు ఆదివారం ఉదయం పత్రపల్లి చెక్పోస్టు వద్ద ముందస్తు సమాచారం మేరకు నిర్వహించిన వాహనాల తనిఖీలలో భాగంగా కర్నాటక ప్రాంతం కే. జి. ఎఫ్ వైపు నుంచి ద్విచక్రవాహనంలో వి. కోట వైపు వస్తున్న కర్నాటక ప్రాంతం క్యాసంబల్ల సమీపంలోని చినకొత్తూరుకు చెందిన కుమార్, వి. కోట మండలం బైరుపల్లి పంచాయతీ బంగ్లావూరు కు చెందిన పవన్ కుమార్ అనే ఇద్దరు యువకులను అనుమానం మీద అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని విచారించిన పోలీసులు వారిని ద్విచక్ర వాహనాల దొంగలుగా గుర్తించి వారివద్ద నుండి వచ్చిన సమాచారంతో వి. కోట మండలంలో సుమారు 20 లక్షల రూపాయలు విలువ చేసే 22 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయమై ఆదివారం ఉదయం స్థానిక పోలీసు స్టేషన్ లో పలమనేరు ఎస్డీపీవో ఎన్. సుధాకర్ రెడ్డి, స్థానిక అర్బన్ సిఐ లింగప్ప పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నాటక కు చెందిన కుమార్, బంగ్లావూరు కు చెందిన పవన్ కుమార్ లు పనీ పాట లేకుండా గాలి తిరుగుళ్ళు తిరుగుతూ ఈజీ మనీ కోసం ద్విచక్ర వాహనాలు దొంగలించేవారని తెలిపారు. దొంగలించిన వాహనాలను వి. కోట మండల కేంద్రంలోని ద్విచక్ర వాహనాల మెకానిక్ లు అయిన నెర్నపల్లికి చెందిన గౌస్ బాష కుమారుడు సలీం (26)గుడుపల్లి మండలం కనమనపల్లి గ్రామానికి చెందిన అశ్వత్ కుమారుడు ఎన్. సుబ్రమణ్యం (21) లకు అందజేసేవారని వారి సాయంతో వాహనాలు విక్రయించి వచ్చిన డబ్బుతో జల్సాలకు పాల్పడే వారన్నారు. నిందితుల సమాచారం తో స్ప్లెండర్ ప్లస్ వాహనాలు 9, పాషియన్ ప్రో వాహనాలు 7, హెూండా యాక్టివా వాహనాలు 2 హెూండా డియో1, బజాజ్ డిస్కవర్1, హెూండా షైన్ 1, టివిఎస్ సూపర్ ఎక్సెల్ వాహనం ఒకటి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వాహనాల విలువ సుమారు 20 లక్షలు పేర్కొన్నారు. అనంతరం ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు తెలిపారు.

పెద్దశేషం వాహనం, గజవాహనంపై

భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

విశాలాంధ్ర - చంద్రగిరి: సంక్రాంతి పర్వదినాలలో భాగంగా ఆదివారం ఉదయం గ్రామ దేవత శ్రీ మూలస్థానం ఎల్లమ్మ శ్రీలక్ష్మి అలంకరణలో పెద్దశేష వాహనం, రాత్రి శ్రీ గజలక్ష్మి అలంకరణ లో గజవాహనంపై పురవీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం రాజులగారి వంశస్థులు, రాత్రి రాజగోపాల్ శెట్టి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. అమ్మవారి ఆలయంలో సంక్రాంతి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో విస్తృత దీపాలంకరణ ఏర్పాటు చేశారు. ఆలయంలో మిరిమిట్లు కొలిపే విధంగా విద్యుత్ దీర్పాలంకరణ, పట్టణ ప్రధాన వీధుల్లో అమ్మవారి విద్యుత్ కటౌట్లు ను ఏర్పాటు చేశారు. ఆలయ ఛైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి, కార్యనిర్వా హణాధికారి తిమ్మారెడ్డి, కమిటీ సభ్యులు, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని యువకుడు మృతి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :- తడ శ్రీకాళహస్తి రహదారి యందు లారీ ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకున్నది. పోలీసులు ఆదివారం అందించిన సమాచారం మేరకు వివరాలు మండలంలోని వేణుగోపాలపురం గ్రామం వద్ద వరదయ్యపాలెం మండలం కాంబాకం గ్రామానికి చెందిన అప్పారావు కుమారుడు నరేష్ రోడ్డుపై వెళుతుండగా తడ నుండి బుచ్చినాయుడు కండ్రిగ మండలానికి వస్తున్న టిప్పర్ లారీ అతివేగంగా నరేష్ (23) ఢీకొనడం తో తలకు తీవ్రమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. నరేష్ వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా ఉండేవాడు, చేతికొచ్చిన కుమారుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు దుఃఖం తో కన్నీరు మున్నీరవు తున్నారు, ప్రమాదంలో మృతి చెందిన యువకుడు మృతదేహాన్ని శ్రీకాళహస్తి పట్టణం ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు, జరిగిన ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఘనంగా ఏపీ పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - వెంకటగిరి: తిరుపతి జిల్లా, వెంకటగిరి పట్టణం సాలివీధికి చెందినప్రముఖ వస్త్ర వ్యాపారి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, ఏపీ పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ .నక్కా వెంకటేశ్వరరావు 57వ జన్మదిన వేడుకలను ఆయన స్వగృహంలో ఘనంగా నిర్వహించారుభారీ కేకును కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. నక్కా వెంకటేశ్వర్ రావు మున్సిపల్ సిబ్బంది, మిత్రులు, శ్రేయోభిలాషులు, వైసిపి నాయకులు, కుటుంబ సభ్యులు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.నక్కా వెంకటేశ్వర్ రావు గారికి అందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న వారందరికీ నక్కా వెంకటేశ్వర్ రావు కృతజ్ఞతలు తెలియజేశారు.

శ్రీరామచంద్రుని అక్షింతలు పంపిణీ

విశాలాంధ్ర - వాకాడు: మండల పరిధిలోని బాలిరెడ్డి పాలెం గ్రామంలో అయోధ్య శ్రీరామ జన్మభూమి దీర్ఘ క్షేత్ర ట్రస్ట్ వారిచే పంపబడిన శ్రీరాముని అక్షింతలను ఆదివారం గ్రామంలోని 700 కుటుంబాలకు శ్రీరామసేన ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శ్రీరామసేన అధ్యక్షుడు కొడవలూరు హరీష్ రెడ్డి మాట్లాడుతూ 22వ తేదీ సోమవారం అయోధ్యలోని శ్రీ బాల రామచంద్రుని ప్రాణ ప్రతిష్ట ముహూర్తం సందర్భంగ ఈ అక్షంతలను శిరసున దాల్చడం ద్వారా ప్రతిష్ట లో పాలుపంచుకున్న అదృష్టం కలుగుతుందని అదేవిధంగా ఆరోజు సాయంత్రం ప్రతి ఇంటి ముందు ఐదు దీపాలను వెలిగించి సకల దేవతల అనుగ్రహాన్ని పొందాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరామసేన కార్యదర్శి పోలిపాటి శివకుమార్,అలిమిలి పవన్,తూపిలి వంశీ,తూపిలి గురు ప్రసాద్,తూపిలి వెంకట సాయి తదితరులు పాల్గొన్నారు.

పారదర్శక పాలన తెచ్చుకుందాం

- బొజ్జల కుటుంబ సభ్యులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకుని పారదర్శక పాలన తెచ్చుకుందామని బొజ్జల కుటుంబ సభ్యులు పిలుపునిచ్చారు. 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా ఆదివారం తమ స్వగ్రామమైన ఊరందూరులో వారు పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ఊరందూరు వాసులకు భోగి, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఊరంతా ఒకే తాటిపై ఉంటూ ఊరందూరు ప్రతిష్టను కాపాడుకోవాలని కోరుకున్నారు. రాష్ట్రంలోనే ఊరందూరుకు ఒక ప్రత్యేకత ఉందన్నారు. అజాత శత్రువులు అయిన బొజ్జల గంగసుబ్బరామిరెడ్డి, బొజ్జల గోపాలకృష్ణారెడ్డి, బొజ్జల హరినాథరెడ్డి తమ జన్మభూమికి ఖ్యాతి తెచ్చారన్నారు. వీరి ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత ఊరందూరు వాసులపై ఉందన్నారు. అందరూ ఏక తాటిపై ఉంటే ఊరందూరు ప్రతిష్టను రాష్ట్ర వ్యాప్తంగా చాటవచ్చన్నారు. ఈ బాధ్యత బొజ్జల కుటుంబం తీసుకుంటుందని... అయితే ఊరు ప్రజలు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో ఊరందూరును ఎంతో అభివృద్ధి చేశారన్నారు. అయితే ప్రస్తుత అధికార పార్టీ నేతలు తమ గ్రామస్తుల మధ్య విభేదాలు సృష్టించడానికి కుట్ర చేస్తుండటం బాధాకరమన్నారు. ఊరంతా ఒక్కటై వైసీపీ నేతల కుట్రలను భగ్నం చేయాలని వారు కోరారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి ఊరందూరు వాసులు అందరూ సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఊరందూరు వాసులు అందరూ సైనికుల్లా పని చేసి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని శాసనసభ్యులుగా గెలిపించాలని వారు కోరుకున్నారు. ఇలా చేస్తే ఊరందూరును మరింత అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బొజ్జల బృందమ్మ, బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, బొజ్జల రిషితారెడ్డి, బొజ్జల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

భోగి మంటల్లో జీపీఎస్ ప్రతులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర సీపీఎస్ ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు ఆదివారం శ్రీకాళహస్తిలో జీపీఎస్ ప్రతులను భోగి మంటల్లో వేసి నిరసన తెలియచేశారు. సీపీఎస్ ఉద్యోగుల సంఘం తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి పీవీ సుబ్బారెడ్డి తమ కుటుంబ సభ్యులతో కలసి ఈ నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఉద్యోగులందరూ భోగి సందర్భంగా సీపీఎస్ రద్దు పత్రులను భోగి మంటలో వేయాలని పిలుపు ఇచ్చామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సీపీఎస్ ఉద్యోగులందరూ సీపీఎస్ ను భోగి మంటలో వేశామన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన మాటను నిలబెట్టుకుని సీపీఎస్, జీపీఎస్ రద్దు చేసి ఉద్యోగుల కోరిక నెరవేర్చాలని ఆయన డిమాండు చేశారు. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునప్రవేశ పెడితే మళ్ళీ ఈ ప్రభుత్వం వైపే 4 లక్షల మంది ఉద్యోగులు బలంగా నిలబడతారన్నారు.

కరెంట్ ఫోల్ ను ఢీ కొన్న ద్విచక్ర వాహనం వ్యక్తి మృతి

విశాలాంధ్ర - చంద్రగిరి: తొండవాడ బైపాస్, రహదారి శ్లోక ఓం బిర్లా పాఠశాల సమీపంలో రహదారికి పక్కనే గల కరెంట్ ఫోల్ ను ఢీకొన్న ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. చంద్రగిరి మండలం అగరాల పంచాయతీ బండకాడపల్లి గ్రామానికి చెందిన విజయ్ కుమార్-25సం. పాత శానంబట్ల లోని గజేంద్రకు చెందిన టిప్పర్ కు డ్రైవర్ గా ఉంటున్నాడు. ఆదివారం ఉదయూర్పం రెండు గంటల ప్రాంతంలో గజేంద్ర ఫోన్ చేసి విజయ్ కుమార్ ను పాతశానంబట్లకు రావాల్సిందిగా కోరటంతో విజయకుమార్ తన ద్విచక్ర వాహనంలో పాతశానంబట్లకు వెళ్లి తిరిగి బండకాడపల్లెకు బయలుదేరారు. మార్గమధ్యమం తొండవాడ బైపాస్ రహదారి శ్లోక ఓం బిర్లా పాఠశాల సమీపంలో అతివేగంగా వస్తూ రహదారి పక్కనే గల కరెంటు స్తంభాన్ని ఢీకొనడంతో తీవ్ర రక్త గాయాలయ్యి విజయ్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న విజయ్ కుమార్ భార్య లక్ష్మి ప్రియ సంఘటన స్థలం చేరుకొని బోరున విలపించింది. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం తిరుపతి ఎస్వీ వైద్య కళాశాలకు తరలించి ఎస్ఐ హిమబిందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య ఓ బాబు ఉన్నట్లు సమాచారం. ప్రధాన సంపాదన పరుడు చనిపోవడంతో ఆ కుటుంబం వీధిపాలయింది. ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

భోగి మంటలు సంతోషాలతో ప్రజలు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ:- తెల్లావారక ముందే పల్లెలేచిందే ...తనవారినందరిని తట్టి లేపింది. ఆదమరిచి నిద్రపోతున్న 'తొలి కోడి'అదిరిపడి మేల్కొంది. అదేపనిగా కూసింది. పల్లె ప్రజలు తొలిజాముతో నిద్రలేచి భోగిమంటలు వేసుకున్నారు. ఆదివారం భోగి మంటలలో కాసుకున్న వేడి నీళ్లు తో తలంటి స్నానం చేశారు. కొత్త బట్టలు ధరించి తనకు కావలసిన వారిని స్నేహితులను నాటు కోళ్ల తో చేసుకున్న టిఫిన్ కు ఆహ్వానించారు. భోగిమంటల సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలో సంక్రాంతి పండుగ సందడి మొదలైంది. ముందుగా భోగి మంటలతో ప్రారంభమయ్యే ఈ పండుగ సంబరాలు అంబరాన్నంటుతాయి. భోగి పండుగ అనునది ఆంధ్రులు జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ. ఆంధ్రులు పెద్ద పండుగగా జరుపుకునే మూడు రోజుల సంక్రాంతి పండుగలో మొదటిరోజును భోగి అంటారు. భోగి పండుగ సాధారణంగా జనవరి 13 లేదా జనవరి 14 తేదిలలో వస్తుంది. భోగి మంటలు, పిండివంటలు ఇంటింటా ముగ్గులతో తెలుగు లోగిళ్లన్నీ కళకళలాడుతున్నాయి. భోగి పండుగ విశిష్టతను దక్షిణాయనంలో సూర్యుడు రోజు రోజుకి భూమికి దక్షిణం వైపుగా కొద్ది కొద్దిగా దూరమవుతూ దక్షిణ అర్ధగోళంలో భూమికి దూరం అవుట వలన భూమిపై బాగా చలి పెరుగుతుంది. ఈ చలి వాతావరణాన్ని తట్టుకునేందుకు ప్రజలు సెగ కోసం భగ భగ మండే చలి మంటలు వేసుకునేవారు, ఉత్తరాయణం ముందురోజుకి చలి విపరీతంగా పెరగడం ఈ చలిని తట్టుకునేందుకు భగ భగ మండే మంటలు అందరు వేయటం వలన ఈ రోజుకు భోగి అనే పేరు వచ్చింది.తెలుగు ప్రజలు జరుపుకునే అతి పెద్ద పండుగల్లో మకర సంక్రాంతి. సూర్య దేవుడు ధనస్సు రాశి నుంచి మకరంలోకి ప్రవేశించే సమయాన్ని 'మకర సంక్రాంతి' అంటారు. ఈ పండుగకు ఒకరోజు ముందు 'భోగి' పండుగను జరుపుకుంటారు. దక్షిణ యానానికి భోగిని చివరి రోజుగా పరిగణిస్తారు. అందుకే దక్షిణాయనంలో పడిన కష్టాలు, సమస్యలన్నీ భోగి మంటల రూపంలో అగ్ని దేవుడికి సమర్పించి రాబోయే ఉత్తరాయణ కాలంలో సుఖసంతోషాలను ప్రసాదించాలనే పరమార్థమే భోగి పండుగ విశిష్టత అని పండితులు చెబుతారు. అందుకే ఈ పవిత్రమైన రోజున తెల్లవారుజామునే నిద్ర లేచి భోగి మంటలు వేస్తారు. ఇదే రోజున సాయంకాలం సమయంలో చిన్నారులపై భోగి పళ్లను పోస్తారు. భోగి రోజు సాయంకాలం సమయంలో బొమ్మల కొలువును కూడా జరుపుతారు. పురాణాల ప్రకారం, శ్రీ మహా విష్ణువుకు భోగి పండుగ అంటే ఎంతో ఇష్టం. ధనుర్మాసంలో గోదా దేవి నెలరోజుల పాటు చేసిన వ్రతానికి మెచ్చి శ్రీ విష్ణుమూర్తి స్వయంగా రంగనాథుడై భూలోకానికి వచ్చాడు. అందుకే భోగి రోజు తెల్లవారుజామునే నిద్ర లేచి, ఇంటి ముందు ముత్యాల ముగ్గులు వేసి, వాటి మధ్యలో గొబ్బెమ్మలు పెడతారు. ఘనంగా భోగి పండుగను భోగభాగ్యాలతో జరుపుకున్నారు, కొంతమంది యువకులు గ్రామీణ క్రీడలతో సందడి చేశారు. దూరప్రాంతాలు చదువుకుని పండుగకు వచ్చిన పిల్లలతో తల్లిదండ్రులు ఆనందంగా గడిపారు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన స్నేహితులతోనూ బంధువులతోనూ మాట ముచ్చట కలుపుతూ పండగ ఆనందాన్ని వెల్లువిరిసేలా భోగి పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు.

ప్రజా కంటక జీవోలను దానం చేసిన టిడిపి శ్రేణులు

విశాలాంధ్ర- వెంకటగిరి: వెంకటగిరి పట్టణములో పార్టీ కార్యాలయం నందు జగన్ ప్రభుత్వం "ప్రజా కంటక జీవోలను భోగిమంటల్లో" దహనం చేస్తున్న నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు ఇంచార్జీవర్యులు శ్రీ కురుగొండ్ల రామకృష్ణ మరియు తెలుగుదేశం పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నాయకుని అంత్యక్రియల్లో కురుగొండ్ల

విశాలాంధ్ర- వెంకటగిరి: వెంకటగిరి మండలం చిన్నపరెడ్డిపల్లి గ్రామము నందు మండల అధ్యక్షులు పప్పు చంద్రమౌళి రెడ్డి మేనల్లుడు వయ్యాల ప్రభాకర్ రెడ్డి గత కొద్ది రోజులుగా మనస్థాపానికి గురై పాయిజన్ తీసుకొని హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం తుదిశ్వాస విడిచాడు. ఈ తెలిసి వారి గ్రామానికి వెళ్లి అతని పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళీలు అర్పిస్తున్న నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఇంఛార్జీవర్యులు శ్రీ కురుగొండ్ల రామకృష్ణ మరియు రాష్ట్ర కార్యదర్శి శ్రీ గంగోడు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైయస్సార్ పశు సంచార వాహనానికి

మందులు కావలెను

మూడు నెలలుగా మందులు కొరతతో పశువులకు అందని వైద్యం.

విశాలాంధ్ర- సత్యవేడు:సత్యవేడు కేంద్రంగా నడుస్తున్న వైయస్సార్ పశు సంచార వాహనానికి మందుల కొరత వేటాడుతుంది.గత మూడు నెలలుగా పశు సంచార వాహనంలో అవసరమైన మందులు లేకపోవడంతో మూగ జీవాలకు వైద్యసేవలు అందని ద్రాక్షగా మారింది.అనారోగ్యానికి గురైన పాడి పశువులతో పాటు పెంపుడు జంతువులు కూడా ఇంటి ముంగిటే వైద్యం అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఏడాది క్రితమే పశు సంచార వాహన సేవలను ప్రారంభించింది.ప్రతివాహనంలోనూ వెటర్నరీ డాక్టర్తో పాటు వెటర్నరీ డిప్లమో సహాయకుడు, డ్రైవర్ ఉంటారు.పైగా ఈ వాహనంలో పశువుల చికిత్సకు సంబంధించి 81 రకాల మందులు అందుబాటులో ఉండాల్సి ఉంది.దీంతోపాటు 54 రకాల అత్యధిక పరికరాలు,హైడ్రాలిక్ సిస్టం ఉంటుంది.పశు సంచార వాహనాల నిర్వహణ బాధ్యతను ప్రభుత్వం జీవీకేఈఎంఆర్ఐ సంస్థకు అప్పగించింది. మూగజీవాలు అనారోగ్యానికి గురైనప్పుడు పాడి రైతు 1962 నెంబర్కు ఫోన్ కాల్ చేస్తే వెంటనే పశు సంచార వాహనం ఇంటి ముంగిటకు వచ్చి వెటర్నరీ డాక్టరు పశువులను పరీక్షించి అవసరమైన చికిత్స చేయడంతో పాటు ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతుంది.అయితే ప్రస్తుతం సత్యవేడు కేంద్రంగా నడుస్తున్న పశు సంచార వాహనంలో ఎలాంటి మందులు లేవు.ముఖ్యంగా పశువు వైద్యానికి ముఖ్యంగా యాంటీబయోటిక్కు సంబంధించి పెన్సిలిన్,ఆక్సిటెట్రా సైక్లోన్,మెలోనిక్స్,అవిల్ తదితర మందులతో పాటు పొట్ట ఉబ్బరానికి సంబంధించిన మందులు ఏవి కూడా అందుబాటులో లేవు.మూడు నెలలుగా మందుల కొరత ఉన్నట్లు సంబంధిత పశు సంచార వాహన వెటర్నరీ డాక్టర్ డాక్టర్ ఝాన్సీ రాణి పేర్కొన్నారు.మందులకు సంబంధించి ప్రతినెల ఉన్నతాధికాలకు ఇండెంట్ పెడుతున్న మందులు రాని పరిస్థితి ఏర్పడింది.ఈ నేపథ్యంలో పశు సంచార వైద్య సేవలు మొక్కుబడిగా కొనసాగుతు న్నది.పైగా ఇక్కడ నడుస్తున్న పశు సంచార వాహనం సత్యవేడు ,నాగలాపురం,వరద య్యపాలెం, బుచ్చి నాయుడు కండ్రిగ తదితర నాలుగు మండలాల్లో పశు సంచార వాహన సేవలను అందిస్తోంది. గతంలో పుష్కలంగా మందులు ఉన్నప్పుడు ప్రతిరోజు 10 నుంచి 15 వరకు పశు వైద్యానికి సంబంధించి రైతు నుంచి ఫోన్ కాల్స్ వచ్చినట్టు వెటర్నరీ సిబ్బంది పేర్కొన్నారు.అయితే ప్రస్తుతం వైయస్సార్ పశు సంచార వాహనంలో మందులు లేకపోవడంతో కేవలం ఒకటి రెండు ఫోన్ కాల్స్ మాత్రమే వస్తున్నాయి.ఈ నేపథ్యంలో అనారోగ్యానికి గురైన పశువులను పరీక్షించి సంబంధిత వెటర్నరీ డాక్టర్ మందుల కోసం ప్రైవేటు షాపులకు రాసిస్తున్నారు. కొందరు పాడి రైతులు గత్యంతరం లేక పశువులను కాపాడుకోవాలన్న ఉద్దేశంతో వెటర్నరీ ప్రైవేట్ షాపుల వద్దకు వెళ్లి మందులను కొనుగోలు చేస్తున్నారు. అయితే గత మూడు నెలలుగా సత్యవేడు కేంద్రంగా నడుస్తున్న పశు సంచార వాహనానికి మందులు కొరత వెంటాడుతున్న సంబంధిత వెటర్నరీ ఉన్నతాధికారులు దీనిపై నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం విమర్శలకు దారి తీస్తోంది. సంచార పశు వైద్య సేవలకు అవసరమైన మందులను సకాలంలో సరఫరా చేయడంలో అధికారులు విఫలమవు తున్నారు.దీంతో ప్రస్తుతం పశు సంచార వాహనం నిరుపయోగంగా మారే అవకాశాలు ఉంది .ఇప్పటికైనా సంబంధిత వెటర్నరీ ఉన్నతాధికారులు దీనిపై స్పందించి వైయస్సార్ పశు సంచార వాహనం ద్వారా పశు వైద్య సేవలు సక్రమంగా ఇంటిముంగిటే అందేటట్లు అవసరమైన మందులను కేటాయించాలని పలువురు పాడి రైతులు కోరుతున్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో శనివారం విశాలాంధ్ర క్యాలెండర్లను ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు, డీఎస్పీ ఎం. సూర్యనారాయణ రెడ్డి, కనుమూరు హరిచంద్రారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కనుమూరు హరిచంద్రారెడ్డి, క్రీడాకారుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా ప్రచురించే పత్రిక విశాలాంధ్ర అన్నారు. విశాలాంధ్ర యాజమాన్యం, విలేకరులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గూడూరు నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, గూడూరు విలేకరి షేక్. జమాలుల్లా, చిల్లకూరు విలేకరి శ్రీనివాసమూర్తి, క్రీడాకారులు పాల్గొన్నారు.

కలుషిత నీటిని అరికట్టాలి

విశాలాంధ్ర -చిత్తూరు: నగరంలోని ఐదవ డివిజన్ సాంబయ్య కండ్రిగలో బోర్లు నుంచి వస్తున్న కలుషిత నీటిని అరికట్టి మంచినీరు అందే విధంగా చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు ప్రజా సంఘాల నేతలు స్థానిక కార్పొరేటర్ హారని రెడ్డికి వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్టేట్లో ఉన్న పరిశ్రమల వల్ల భూగర్భ జలాలు కలుషితమయ్యాయని తద్వారా బోర్ల లోని నీరంతా కలుషితం అయినట్టు పేర్కొన్నారు. వెంటనే స్పందించి మంచినీరు అందేలా చర్యలు చేపట్టాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నేత నాగరాజు స్థానిక ప్రజలు ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.

టీడీపీ తీర్థం పుచ్చుకున్న 150 వైసీపీ కుటుంబాలు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు గమళ్లపాలెంలోని టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన 150 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. చిల్లకూరు మండలం ఏలూరు గ్రామం నుండి 70 కుటుంబాలు, గూడూరు మండలం కొండగుంట గ్రామానికి చెందిన 80 కుటుంబాలు ఉన్నాయి. వైసీపీ నాయకులు కార్యకర్తలకు, తెలుగుదేశం పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. తొలుత నూతనంగా పార్టీలో చేరిన వైసీపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ను గజమాలతో సత్కరించారు. వైసీపీ పార్టీలో సరైన ప్రాధాన్యత, గౌరవం లేనందునే పార్టీని వీడి టిడిపిలో చేరుతున్నామని వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ గెలుపుకు అహర్నిశలు పనిచేసే భారీ మెజారిటీతో గెలిపించుకుని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబుకి బహుమతి ఇస్తామని ప్రకటించారు. మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అరాచకాలు, అవినీతి, అక్రమాలను చూసి సహించలేక వైసీపీ నుండి ఇప్పటికే టిడిపిలో చాలామంది చేరుతున్నారని, గూడూరు నియోజకవర్గంలోని ఇతర మండలాల నుండి కూడా భారీగా చేరికలు ఉంటాయన్నారు. కొండగుంట, ఏలూరు గ్రామాల నుండి టిడిపిలో చేరిన కుటుంబాల అందరికీ ధన్యవాదాలు తెలిపారు. అలాగే వచ్చే ఎన్ని కలలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడుని చేసుకునేందుకు, ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుం దన్నారు. కార్యకర్తలకు ప్రతినిత్యం అందుబాటులో ఉంటానన్నారు. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన వారిలో గూడూరు మండలం కొండగుంట నుంచి శ్రీనివాసులు రెడ్డి, మల్లారెడ్డి, అనిల్ రెడ్డి, రాధయ్య, మగ్గం రాజగోపాల్, శ్రీనివాసులు, చిల్లకూరు మండలం ఏలూరు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణాధ్యక్షుడు పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, మట్టం శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రముఖులను కలిసిన ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్

విశాలాంధ్ర - గూడూరు : ఎమ్మెల్సీ, నియోజకవర్గ సమన్వయకర్త మేరిగ మురళీధర్ వైసీపీ సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి, కొడవలూరు ధనుంజయ్ రెడ్డి, కోడూరు మీరారెడ్డి దంపతులను మర్యాద పూర్వకంగా కలిశారు. అధిష్ఠానం మేరిగ మురళీధర్ ను ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖరారు చేసిన తర్వాత వరుసగా రెడ్డి సామాజిక వర్గం నాయకులను కలిసి రానున్న ఎన్నికలలో మద్దతుగా ఆశీర్వదం చాలని కోరుతున్నారు. నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్యే అభ్యర్థి స్వయంగా ఇళ్లకొచ్చి కోరుతుండడంతో సంపూర్ణ మద్దతు ఇస్తామని, జగనన్న మాటే శిరోధార్యమని అంటున్నారు.

కనుమూరు హరిచంద్రారెడ్డి సేవలు స్ఫూర్తిదాయకం

స్టేడియంలో మహిళలకు యోగా కేంద్రం ఏర్పాటుకు కృషి : ఎమ్మెల్యే వరప్రసాద్ రావు

సొంతపేరు కోసం కాదు సమాజం కోసం పనిచేయాలి : కనుమూరు - పండుగలకు ముందే పండుగ వాతావరణం : డీఎస్పీ

అట్టహాసంగా గూడూరులో ఎంసీఎల్ వెటరన్ క్రికెట్ పోటీలు

విశాలాంధ్ర - గూడూరు : కనుమూరు హరిచంద్రారెడ్డి సేవలు స్ఫూర్తిదాయకమని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు అన్నారు. గూడూరులోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో మాస్టర్ క్రికెట్ లీగ్ 2024 పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సుకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే, డీఎస్పీ విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడా, సేవా, ఆధ్యాత్మిక, సాంస్కృతిక రంగాలలో కనుమూరు హరిచంద్రారెడ్డి నిస్వార్థ సేవలు అందిస్తున్నారని కొనియాడారు. పదహారేళ్లగా వెటరన్ పోటీలను గూడూరులో సొంత నిధులతో నిర్వహిస్తుండడం గొప్ప విషయమన్నారు. గూడూరు పట్టణం ముంపుకు గురికాకుండా ఎంపీగా ఉన్న సమయంలో కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి జాతీయ రహదారిపై హై లెవల్ వంతెన నిర్మాణానికి 150 కోట్లు మంజూరు చేయించామని గుర్తుచేశారు. మరుగుదొడ్ల ఆవశ్యకతను గుర్తించి పట్టణంలో అధునాతన టాయిలెట్లను నిర్మించామన్నారు. రెండో పట్టణం వైపు రైల్వే టికెట్ కౌంటర్ ఏర్పాటు చేశామన్నారు.స్టేడియంలో మహిళల కోసం యోగా కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. డీఎస్పీ ఎం. రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గూడూరు క్రీడలకు పుట్టినిల్లు అన్నారు. హరిచంద్రారెడ్డి ట్రస్ట్ ఏర్పాటు చేసి గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని హర్షణీయన్నారు. పండుగకు ముందే స్టేడియంలో క్రీడాకారులతో పండుగ వాతావరణం కనిపిస్తోందన్నారు. కనుమూరు హరిచంద్రారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కనుమూరు హరిచంద్రారెడ్డి మాట్లాడుతూ ఇద్దరు స్నేహితుల ఆలోచనతో ప్రారంభైన మాస్టర్ లీగ్ పోటీలు గత పదహారేళ్లగా ట్రస్ట్ తరపున నిర్వహిస్తున్నామన్నారు. స్టేడియంలో క్రికెట్ ఈశాన్యం వైపున అంతర్జాతీయ ప్రమాణాల మేరకు 80 యార్డ్స్ ఉండేందుకు స్థలం కేటాయించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే వరప్రసాద్ రావుకు గూడూరు పట్టణ క్రీడాకారులు, క్రీడాభిమానుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. సొంతపేరు కోసం కాకుండా సమాజ హితం కోసం పనిచేయాలని యువతకు పిలుపునిచ్చారు. 15ఏళ్లపాటు క్రమం తప్పకుండా ఈ పోటీలు నిర్వహిస్తుండం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ పోటీలను ఆదరిస్తున్న పట్టణ ప్రజలకు, స్టేడియంను క్రీడలను అనుగుణంగా తయారు చేసిన క్రీడాకారులకు మాస్టర్ లీగ్ క్రీడాకారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం క్రికెట్ పోటీలను అతిధుల చేతులమీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వేగూరు రాజేంద్రప్రసాద్, టీ. నాగేశ్వరరావు, ఆరుజట్ల కెప్టెన్లు, వెటరన్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఆవు దూడ విరాళం

విశాలాంధ్ర-చౌడేపల్లి : మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ బోయ కొండ గంగమ్మ దేవస్థానములో నేడు భక్తుల రద్దీ ఎక్కువగా వున్నందున భక్తులకు దేవస్థాన ఛైర్మన్ వి. నాగరాజ రెడ్డి అమ్మవారి దర్శనము మరియు ఉచిత ప్రసాదముల పంపిణీ సులువుగా జరుగునట్లు చర్యలు తీసుకొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు. లైన్లు, చిన్న భోగము మరియు పెద్ద భోగము వద్ద తనిఖీ చేసి సదరు పరిసర ప్రాంతమంతయూ శుభ్రముగా వుంచమని మరియు భక్తులకు ఎటువంటి అసౌకర్యములు కలుగకుండా చర్యలు తీసుకొన్నారు. నేడు దేవస్థాన గోశాలకు రేవంత్, పెద్దఉప్పరపల్లి వాస్తవ్యులు ఆవు మరియు దూడను విరాళముగా ఇచ్చియున్నారు. ఈ కార్యక్రమములో ధర్మకర్తల మండలి సభ్యులు యస్. పవన్ కుమార్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

భోగిమంటల్లో ప్రజా వ్యతిరేక జి ఓలు

కీడు తొలగాలి

---- టీడీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి ----

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గం, పుత్తూరు మున్సిపాలిటీ 1వ వార్డ్, మిట్టపల్లూరు లో రాష్ట్ర తెలుగు దేశం పార్టీ - జనసేన పార్టీ ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో వైయస్ జగన్ రెడ్డి 57 నెలలుగా భారత రాజ్యాంగానికి విరుద్ధంగా ప్రజా వ్యతిరేక విధానాలతో వారి స్వార్థ ప్రయోజనాల కోసం అడ్డగోలుగా జి.ఓ లు, అమలు కాని పథకాలతో ప్రజలను మోసం చేస్తున్న కాపీలను " భోగి మంటలు " లో వేసి దగ్ధం చేసి కీడు తొలగాలి - ఏ పి వెలగాలి (భోగి సంకల్పం) అనే నినాదంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంచిరోజులు రావాలని జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి తెలియజేసారు ఈ కార్యక్రమం లో వార్డ్ టీడీపీ ప్రధాన కార్యదర్శి అర్జున్ రెడ్డి,మాజీ వార్డ్ అధ్యక్షులు అర్ముగ రెడ్డి,పుత్తూరు పట్టణ టీడీపీ ఉపాధ్యక్షులు ఎలుమలైరెడ్డి,పట్టణ కార్యదర్శినాగ రాజు, చిదంబరం ,జిల్లా టీ.ఎన్.టి.యు.సి కార్యదర్శి మణి రెడ్డి,వార్డ్ కార్యదర్శులు చిరంజీవి నారాయణ, కుప్పారెడ్డి,నాగరాజు,మహేష్, శశికుమార్,గోవిందస్వామి, గణపతి,దశరదన్, సురేష్, రమేష్,గణేష్,వినాయకం,కన్నయ్య, వరుగుణ, సుబ్బరామి రెడ్డి, వెంకటేష్, ప్రియ, విజయ, లక్ష్మి , మురగమ్మ, దేవయాని,దేశమ్మ తదితరులు పాల్గొన్నారు.

పండగ పూట విషాదం

- కలుగుంట వద్ద రోడ్డు ప్రమాదం
ముగ్గురు యువకులు దుర్మరణం

విశాలాంధ్ర - నాయుడుపేట: దొరవారిసత్రం మండల పరిధిలోని కలగుంట గ్రామ సమీపాన ఉన్న జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో గౌతమ్ (23) మునిరాజా (29) రాంకి(24) ముగ్గురు యువకులు దుర్మరణం పాలయ్యారు. సేకరించిన వివరాల మేరకు గౌతమ్ స్వగ్రామం ఏకొల్లు గ్రామానికి చెందినవాడు, రామ్ కి స్వగ్రామం బాలాజీ గార్డెన్,నాయుడుపేట మునిరాజ స్వగ్రామం నాయుడుపేట లోతోనిగుంట కు చెందినవారు. వీరు ముగ్గురు నాయుడుపేట వైపు నుండి బైక్ లో గౌతమ్ అనే యువకుడిని తన స్వగ్రామం అయినటువంటి ఏకొల్లు గ్రామానికి తీసుకుని వచ్చి వదిలి వెళ్లాలన్న ఉద్దేశంతో వస్తూ ఉండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలిసింది.బైక్ డివైడర్ ఢీకొని ప్రమాదం జరిగిందా, గుర్తుతెలియని వాహనం ఢీకొనడం వల్ల ప్రమాదం జరిగిందా అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు.కాగా ప్రమాదం జరిగిన వెంటనే హైవే మొబైల్ సిబ్బంది,పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని సహాయ చర్యలు చేపట్టారు.ప్రాణాపాయ స్థితిలో ఉన్న మునిరాజాను నాయుడుపేట ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. మునిరాజా హాస్పిటల్ లో మృతి చెందాడు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు దొరవారిసత్రం ఎస్సై తిరుమల రావు తెలిపారు.

మదర్ థెరిసా విద్యార్థుల ప్రభంజనం

V AMRUTHA BBA 9.17 C MANASA B.COM 8.83 G SUJITHA BSC 8.95 S SAMEERA BSC 8.96

S SAJIDA BSC 9.39 K ROHINI BSC 9.50

విశాలాంధ్ర- గంగవరం: మండలంలోని మదర్ థెరిసా డిగ్రీ విద్యార్థులు మొదటి సంవత్సరం ఫలితాలు ప్రభంజనం సృష్టించారు.బీ ఎస్ సీ లో రోహిణి 9.50సాహిదా 9.39,సమీరా 9.30,సుజాత 8.95,ప్రియ శ్రీ 8.85,అశ్విని 8.83,దీప్తి 9.85,అమృత 9.56,పునీతకుమార్ 9.37మొత్తం 310మంది పరీక్షలు వ్రాయగా 200మంది డిస్టిన్,110మంది మొదటి శ్రేణిలో ఫలితాలు సాధించినట్లు కరెస్పాండ్ రవీంద్రబాబు తెలిపారుఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను చైర్మన్ సునీల్, అడ్వైసర్ రాజేంద్ర రెడ్డి అభినందనలు తెలిపారు.

నేడు, రేపు ముక్కంటి ఆలయంలో అభిషేకాలు రద్దు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సంక్రాంతి, కనుమ పండుగ పురస్కరించుకుని సోమ, మంగళవారం శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో అభిషేకాలు రద్దు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణా ధికారి కేవీస్ రామారావు తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ రెండు రోజులు ఆలయం తరవున మాత్రమే అభిషేకాలు చేస్తామని ఆయన పేర్కొన్నారు. కనుమ పండుగ రోజున స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షి కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. గిరి ప్రదక్షిణ సందర్భంగా ఉదయం 4.40గంటలకు ఆలయం తెరుస్తామన్నారు. స్వామి అమ్మవార్ల అభిషేకాలు ఆలయం తరవున చేసిన అనంతరం ఉదయం 7.30 గంటల పైన గిరి ప్రదక్షణ కార్యక్రమం ప్రారంభమవుతుందని రామారావు తెలిపారు. భక్తులు ఈ గిరి ప్రదక్షిణలో పాల్గొని విజయవంతం చేయాలని ఈవో రామారావు కోరుకున్నారు.

వృద్ధులకు అన్నదానం, ప్లేట్లు వితరణ

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం లోనే రాస్ వృద్ధాశ్రమంలో ఆదివారం భోగి పండుగ సందర్భంగా కార్వేటి నగరం చిన్ననాటి స్నేహితులు కలిసి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. అదేవిధంగా 5000 రూపాయలు విలువచేసే ప్లేట్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధులను తల్లిదండ్రులతో సమానంగా చూసుకోవాలని పిలుపునిచ్చారు. ఇదే విధంగా ప్రతి ఏడాది ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇలా చేయడం పట్ల వృద్ధులు ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి స్నేహితులువేలు, వినాయక భూపాల్, రమేష్, మనీ, దాము, సతీష్, బాలాజీ, కుమార్, బంగారయ్య, వృద్ధులు పాల్గొన్నారు.

అరిసెలు, గారెలు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలో సాయి సత్సంగం నిర్వాహకులు డాక్టర్ కోట సునీల్ కుమార్ ఆదివారం నిరాదరణకు గురై ఫుట్ పాత్ లపై ఉన్న పేదలకు సంక్రాంతి పండుగ సందర్భంగా అరిసెలు, గారెలు, భోజనం పంపిణీ చేశారు. ఆయన వెంట సాయి సత్సంగం నిలయం సభ్యులు ఉన్నారు.

భూమి హక్కు చట్టం ప్రతులను భోగి మంటలలో దగ్ధం

విశాలాంధ్ర-పుత్తూరు: భారత కమ్యూనిస్టు పార్టీ సిపి పార్టీ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూమి హక్కు చట్టం ప్రతులను సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య భోగి మంటలలో దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేకమైన, ప్రజా కంటక మైన,రాష్ట్ర ప్రజలందరకు తీవ్రంగా నష్టం కలిగించే భూమి హక్కు చట్టం నల్ల చట్టం అని ప్రజల యొక్క సొంత ఆస్తులను ప్రభుత్వ అధికారుల కాళ్ళ దగ్గర, ప్రజా ప్రతినిధుల కనుసున్నల్లో నడిచే విధంగా ప్రజల యొక్క కడుపులు కొట్టే విధంగా ఈ చట్టం ఉందని వెంటనే చట్టాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెంటు భూమి లేదా స్థలము కొన్నాలన్న అమ్మాలన్నా ప్రజల కి ఎటువంటి సంబంధం లేకుండా మండల అధికారి ఈ పొలము స్థలము భూమి అతనిదే అని సర్టిఫై ఇచ్చిన తర్వాతనే రిజిస్ట్రేషన్ చేయాలన్నడం చాలా దుర్మార్గం, కన్న తల్లిదండ్రులు కొడుకులకు కూతుర్లకు కానుక ఇవ్వాలన్న రిజిస్ట్రేషన్ చేయాలన్నా మండల అధికారి ప్రమేయం లేకుండా చేయలేని దుర్మార్గమైన చట్టం అన్నారు.ఎవరైనా ప్రజల భూమిని కబ్జా చేస్తే దానిపై కేసు పెట్టాలన్న కోర్టుకు వెళ్లాలన్నా సర్టిఫై చేయాల్సిన అవసరాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు అది కూడా హైకోర్టులో లాయర్ల సహాయం లేకుండానే డైరెక్ట్ గా కేసు వేయాలంటే ప్రజలు ఎంత ఇబ్బందికి గురవుతారో ఎన్ని కిలోమీటర్లు ప్రయాణం చేసి ఆర్థిక భారంతో ఉంటుందో అర్థం కాని పరిస్థితి నెలకొని ఉందని కోట్లు జడ్జీలను ఎక్కువ మందిని నియమించకుండా ఒక్క అధికారి వల్లే ఏమి పరిష్కారం అవుతుందని దుయ్యబట్టారు భారతదేశ వ్యాప్తంగా నాలుగు కోట్ల కేసులు పెండింగ్లో ఉన్న పరిష్కారం ఉంచలేని జిల్లా మొత్తం మీద ఒక అధికారి ఏ విధంగా పరిష్కరిస్తాడు అని ప్రశ్నించారు.వెంటనే భూమి హక్కు చట్టాన్ని రద్దు చేయకపోతే భోగిమంటల్లో దగ్ధం చే చేసిన భూమి హక్కు చట్టం ప్రతులు లాగా 2024 ఎలక్షన్లలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలందరూ దగ్ధం చేస్తారని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

భరత్‌ను గెలిపించి సేవచేసుకునే అవకాశాన్ని కల్పించండి

విశాలాంధ్ర - కుప్పం: కుప్పం మున్సిపాలిటీ 25 వ వార్డు లక్ష్మీపురం, చీమనాయన పల్లి, గరిసబావి, కాలనీ, సూరప్ప కొట్టాలు, వినాయకపురం గ్రామాల్లో జగనన్నతో జనం భరత్ అన్న తో మనం కార్యక్రమంలో కుప్పం వైసిపి ఇంచార్జ్ చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గా పద్మిణి ప్రతి గడప గడపకు వెళ్లి అక్క చెల్లెమ్మలకు, అవ్వలకు సాంప్రదాయబద్ధంగా పసుపు కుంకుమతో పాటు చీరను పెట్టి వారి ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు రూపంలో ఎమ్మెల్సీ భరత్ ను ఆశీర్వదించాలని కోరారు. అందరితో మమేకంగా చిరునవ్వుతో పలకరించారు, మా మావయ్య కీర్తిశేషులు రిటైర్డ్ ఐఏఎస్ చంద్రమౌళి మన నియోజకవర్గంలో రెండుసార్లు పోటీ చేసి ఒక్కసారి గెలుపు అంచుల దాకా వచ్చి ఓడిపోవడం జరిగింది మన నియోజకవర్గ కోసం అహిర్నిశలు కష్టపడిన వ్యక్తి ఈరోజు మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరం. అతడి స్థానంలో అతని తనయుడైన మా ఆయన కే.ఆర్.జే భరత్ కుప్పం ప్రజలకు ఎనలేని సేవలు చేస్తూ, ప్రతి గడపను తొక్కి ప్రతి కుటుంబంలో ఒక సభ్యుడుగా మీకందరికీ అందుబాటులో వుంటున్నాడు అని. చంద్రమౌళి కుటుంబానికి మీరందరూ అండగా ఉంటారని మా కుటుంబానికి ఒక అవకాశం కల్పించాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో మీరందరూ మీ బిడ్డగా మీ ఇంట్లో ఒక్కడిగా గుర్తించి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా మా ఆయన కే.ఆర్.జే భరత్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భరత్, కౌన్సిలర్ లు సోము, మని , వైసిపి కార్యకర్తలు, నేతలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామాలలో ఘనంగా సంక్రాంతి వేడుకలు





విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలో ఉన్న గ్రామాలవారీగా సంక్రాంతి సంబరాలు ప్రజలు వైభవంగా పల్లె వాతావరణంలో బంధుమిత్రులతో పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. కుటుంబసభ్యులు బంధువులతో కొత్త అల్లుళ్లతో పండుగను ఉదయం నాలుగు గంటల నుంచే భోగి మంటలతో పండుగను గ్రామాలలో వైభవంగా నిర్వహించుకున్నారు. కొత్తబట్టలు ధరించి కుటుంబసభ్యులతో పండుగను వైభవంగా నిర్వహించుకున్నారు. గ్రామాలల్లో ఊరేగింపులు కార్యక్రమాలను కుందేలు పార్వేటలు, యువతీ యువకులకు ఆటల పోటీలను నిర్వహిస్తారు.

భూ హక్కు చట్టం కాదు- భూ బకాసురుల చట్టం:సిపిఐ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన నిషేధిత భూముల జాబితా 22 ఏ చట్ట సవరణ, సిఏఆర్డి ప్రైమ్ 2.0 సచివాలయాలకు భూముల రిజిస్ట్రేషన్ చేసే హోదా కల్పన, శాశ్వత భూ హక్కు చట్టం 27/2023 తీసుకురావడం వెనుక ఈ రాష్ట్రంలో విలువైన ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను ఆక్రమించి అమ్ముకొని సొమ్ము చేసుకునే కుట్రలు దాగి ఉన్నాయని, భూబకాసురుల చట్టం ఉపసంహరించుకునేంతవరకు ఉద్యమం ఆగదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రామయ్య, ఏరియా కార్యదర్శి పి.సుబ్బరాయుడులు స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయం వద్ద భోగి మంటల్లో జీవో ప్రతుల దగ్ధం అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో భూమిలేని పేదలకు బంజరు భూములు పంపిణీ చేసేందుకు పాలక ప్రభుత్వాలు అసైన్‌మెంట్ కమిటీల ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు భూములు కేటాయించాలన్నారు. వారికి కేటాయించిన భూములు కొంతమంది అన్యాక్రాంతం చేయడం, దౌర్జన్యంగా కొనుగోలు చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని అసైన్‌మెంట్ భూములను అమ్మడం, కొనుగోలు ఆపాలని చేసిన విజ్ఞప్తులకు అసైన్‌మెంట్, దేవదాయ, ఇనామ్, వక్ఫ్‌బోర్డ్, వంక, వాగు, చెరువు, రస్తా భూములను నిషేధిత భూముల జాబితా 22ఏలో చేర్చిందన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి డాట్ ల్యాండ్ క్రమబద్ధీకరణ పేరుతో అసైన్‌మెంట్ భూములను నిషేధిక భూములను రిజిస్ట్రేషన్కు అంగీకరిస్తూ 22ఏ చట్ట సవరణ చేసి ఆక్రమించి అమ్ముకోవడానికి ద్వారాలు తెరిచారన్నారు. దీనివల్ల భవిశ్యత్తులో దళిత, బహుజన, మైనార్టీ వర్గాలకు భూమిని శాశ్వతంగా దూరం చేయడమే అవుతుందన్నారు. అధికారులను ప్రలోభపెట్టి తప్పుడుపత్రాలు సృష్టించి అడ్డగోలుగా ఆక్రమించిన అధికార పార్టీ నేతల ఆస్తిని చట్టబద్ధత కల్పించేందుకు శాశ్వత భూహక్కు చట్టం 27/2023 తీసుకువచ్చి అధికార పార్టీ నామినేటెడ్ ట్రిబునల్‌కు సర్వహక్కులు కల్పించి రాజ్యాంగ స్ఫూర్తిని విరుద్ధంగా తీసుకువచ్చారన్నారు. అందుకోసం తక్కువ సమయంలో ఎక్కువ భూములను అధికార పార్టీ కనుసన్నల్లో రిజిస్ట్రేషన్ చేయించేందుకు గ్రామ, వార్డు సచివాలయాలకు సబ్ రిజిస్ట్రార్ స్థాయి అధికారాలు కట్టబెట్టి పార్టీ కనుసన్నల్లో అధికారికంగా ఆస్తులను కబ్జా చేసేందుకు జగన్ సర్కారు కుట్రలు చేస్తుందన్నారు. అధికార పార్టీ కుట్రలను తిప్పి కొట్టకపోతే భవిశ్యత్తులో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు రక్షణ లేకుండా పోతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు శివారెడ్డి, రామకృష్ణ, చంద్రశేఖర్, షరీఫ్, మచ్చాశ్రీను, మద్దిలేటి, రవిచంద్ర, ఏఐవైఎఫ్ ఉపాధ్యక్షులు దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘానికి స్థలం వితరణఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఏపీజే అబ్దుల్ కలాం భవన నిర్మాణ సంఘం కార్యాలయం ఏర్పాటుకు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి 7సెంట్ల స్థలం వితరణగా అందజేశారు. ఆదివారం చెన్నమరాజుపల్లె గ్రామ సమీపంలో ఏపీజే అబ్దుల్ కలాం భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయం నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ భవననిర్మాణ కార్మికుల శ్రమను గుర్తించామని, ఎండ, వాన, గాలి అనక పనులు చేస్తున్నారని కొనిఆడారు. భవననిర్మాణ కార్మిక సంఘం నాయకులు కలిసి తమ కార్యాలయం ఏర్పాటుకోసం స్థలం అడిగారని తాను వెంటనే స్పందించి తన సొంత నిధులతో స్థలం కొనుగోలు చేసి భవననిర్మాణ కార్మికులకు అందిస్తున్నామని తెలిపారు

భూ యాజమాన్య హక్కు చట్టం రైతులకు ప్రమాదకరం:సిపిఐ

విశాలాంధ్ర - గూడూరు : భూ యాజమాన్య హక్కు చట్టం ప్రమాదకరమని రైతు సంఘం జిల్లా నాయకులు సీవీఆర్. కుమార్ అన్నారు. ఆదివారం గూడూరు సీపీఐ కార్యాలయం ఎదుట భూ యాజమాన్య హక్కు చట్టం 512 జీఓ ప్రతులను భోగి మంటల్లో వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో భూ సమస్యలు న్యాయ శాఖ పరిధిలో ఉండేవన్నారు. ఈ నూతన చట్టంతో రెవెన్యూ ఉన్నతాధికారులే భూ సమస్యలను పరిష్కరిస్తారన్నారు. దీంతో కేవలం పెత్తందారులు, భూస్వాములను లాభం చేకూరుతుందన్నారు. చిన్న, సన్నకారు రైతులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సీహెచ్. ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలో ఈ చట్టం ఎక్కడా అమలు చేయకపోయినా రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అమలు చేసేందుకు ముందుకురావడం దురదృష్టమన్నారు. రైతులకు ఇబ్బందికరంగా ఉండే ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు. లేనిపక్షంలో వైసీపీ రానున్న ఎన్నికల్లో వైసీపీ ఘోరంగా ఓడిపోవడం ఖాయమన్నారు. సీపీఐ నియోజకవర్గ, పట్టణ కార్యదర్శులు జీ. శశికుమార్, షేక్. కాలేషా మాట్లాడుతూ భూ యాజమాన్య హక్కు చట్టాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీలతో పాటు ప్రజా సంఘాలు, రైతు సంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం 512 జీఓ ప్రతులను బోగి మంటల్లో దగ్ధం చేశారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు కే. నారాయణ, ఎంబేటి చంద్రయ్య, ఇన్సాఫ్ సమితి రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్. జమాలుల్లా, రైతు షేక్. బాషా మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల పోటీల నిర్వహణ అభినందనీయం : డీఎస్పీ

విశాలాంధ్ర - గూడూరు : పండుగల సమయంలో క్రికెట్ పోటీల నిర్వహణ అభినందనీయమని బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యుల సేవలను డీఎస్పీ కొనియాడారు. గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో బెస్ట్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఈ నెల 16, 17, 18 తేదీలలో సంక్రాంతి క్రికెట్ క్రీడా పోటీల జెర్సీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ కుమార్ తన మిత్రులతో కలిసి సంక్రాంతి క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ పోటీలలో పోలీస్ శాఖ, రెవెన్యూ, మున్సిపల్, ఎలక్ట్రికల్, న్యాయ శాఖ, బెస్ట్ ఫ్రెండ్స్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జట్లు ఈ పోటీలలో పాల్గొంటున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆత్మకూరు సురేష్, రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్, ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్. జమాలుల్లా, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు శివ కుమార్, గోపి, కృపానిధి, నిరంజన్, వెంకి, ఆయా జట్ల కెప్టెన్లు పాల్గొన్నారు.

ఇంటింటా ఆనందోత్సవాల భోగి

విశాలాంధ్ర - కార్వేటినగరం :కార్వేటినగరం మండలంలో భోగి పండుగను ఇంటింటా ఆనందోత్సవాలతో జరుపుకున్నారు శనివారం ఉదయం 3గంటల నుండి చిన్నారులు మహిళలు చిన్నపెద్ద తేడా లేకుండా కేకలు వేసుకొంటూ భోగీల వద్ద చలిమంటలు కాంచుకుంటు చాలమంది వీధుల్లో కనబడ్డారు, తర తరాలనుండి వస్తున్న ఆనవాయితీ ప్రకారం భోగిమంటల్లో స్నానాలకు నీళ్ల పెట్టి మంచినూనెతొ తలకంటుకుని యువత కోలహలంగా కనిపించడం జరిగింది.మహిళలు రంగు రంగులతో కూడిన ముగ్గులు పోటీలపై వేయడంతో చూపరులను ఎంతో ఆకట్టుకున్నాయి. విద్యార్థులు. చిన్నపిల్లలు కొత్తబట్టలు దరించి గొబిళ్ళుతట్టారు. మండలంలోని కార్వేటినగరం, పాదిరి కుప్పం, ఆర్కేవీబిపేట.డి.ఎం.పురం.కే.ఎం.పురం. కొల్లాగుంట, ఎర్రమరాజుపల్లి,సి డికండిగ, టీకేఎం పేట,కత్తెరపల్లి. పలుగ్రామాలలో తెలుగు దనాన్ని ఉట్టి పడేలా అత్యంత వైభవంగా పండుగను జరపుకోవడం జరిగింది. ప్రతి ఇంట వేసిన రంగవల్లులు పలువురిని ఆకట్టుకొంది.

ఇద్దరు చైన్ స్నాచర్ల అరెస్ట్

142తులాల బంగారు ఆభరణాలు, బైక్ స్వాధీనం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒంటరి మహిళల మెడలో బంగారు గొలుసులను అపహరించే ఇద్దరు యువకులను అరెస్టు చేసినట్లు సీఐ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం సాయంత్రం గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ వివరాలు వెల్లడించారు. చిట్టేటి అనిల్ కుమార్, సంక్రాంతి శ్రీనివాస్ ను అరెస్టు చేసి వారి నుంచి 9 లక్షల రూపాయల విలువ చేసే 142 తులాల బంగారు ఆభరణాలు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ సమావేశంలో రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాదీనం- ఒకరి అరెస్టు

విశాలాంధ్ర - గుడిపాల :గుడిపాల మండలంలోని గుడిపాల పి.యస్, ఎస్సై కె. రామ మోహన్ సమాచారం మేరకు ఎస్సై కె రామ మోహన్ మరియు ఐడి పార్టీ సిబ్బంది నిర్వహించిన తనిఖీలో భాగం గా కర్నాటక రాష్ట్రానికి చెందిన మద్యం టెట్రా ప్యాకెట్ కలిగి ఉండి మరియు అమ్ముతున్న ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 960 మద్యం టెట్రా ప్యాకెట్ లను స్వాధీనం చేసుకోవడం అయినది, స్వాధీనం చేసుకొన్న మద్యం మరియు దాని మంతింపు మొత్తము విలువ 82,000/- రూపాయలు . ముద్దాయి అయిన కే. రమేష్, వయస్సు : 46 సంవత్సరాలు, తండ్రి: లేట్ కె. మార్కొండ రెడ్డి, పాపసముద్రం గ్రామం మరియు గుడిపాల మండలం పిల్లారికుప్పం కు చెందిన హరి అనే అతను రమేష్ ఇంటి ప్రక్క ఉన్న ముళ్ళ పొదలలో పైన తెలిపిన కర్నాటక రాష్ట్రానికి చెందిన అమృత్ సిల్వర్ కప్ పేరు గల మద్యం టెట్రా ప్యాకెట్లను పెట్టుకొని అమ్ముతుండగా పోలీస్ ల ద్వారా మొదటి ముద్దాయి రమేష్ పట్టుబడ్డాడు అయినది. అతని తో పాటుగా ఉన్న అతని భాగస్వామి హరి సదరు స్థలం నుండి పారిపోవడం అయినది.

కలెక్టరును కలసిన ఎంజీఎం అధినేత

విశాలాంధ్ర-తొట్టంబేడు: సంక్రాంతి పండుగ కోసం తమ స్వగ్రామమైన తొట్టంబేడు మండలం పూడికి వచ్చిన కర్నూలు కలెక్టరు సృజన, ఆమె తండ్రి, విశ్రాంత ఐఏఎస్ గుమ్మళ్ల బలరాయ్యను ఆదివారం ఎంజీఎం అధినేత గుడ్లూరు మల్లిఖార్జుననాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేశారు. మల్లిఖార్జున నాయుడుతో పాటటు ఆయన తండ్రి, లింగమనాయుడుపల్లి మాజీ సర్పంచ్ గుడ్లూరు చెంచు రామానాయుడు కూడా వారిని కలసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంజీఎం గార్డెన్ లో సేకరించిన రుద్రాక్షలతో తయారైన మాలని వారికి బహుకరించారు. ఈ సందర్భంగా సృజన మాట్లాడుతూ... 2014లో ఎంజీఎం జూనియర్ కాలేజీని తన చేతులు మీదుగా ప్రారంభించి ఈ ప్రాంత వాసులకు విద్యాదానం చేస్తున్నందుకు వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. తాను రుద్రాక్ష వృక్షాలను నేరుగా వచ్చి సందర్శిస్తానని తెలియజేశారు. ఇక గుమ్మళ్ల బలరామయ్య మాట్లాడుతూ శ్రీకాళహస్తిలోని ఎంజీఎం హాస్పిటల్, ఎంజీఎం స్కూల్, కళాశాల స్థాపించి స్థానికులకు సేవ చేయడం అభినందనీయమన్నారు.

24 మందితో జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ

విశాలాంధ్ర -చిత్తూరు : జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ ఆదివారం చిత్తూరు ప్రెస్ క్లబ్ లో ప్రకటించారు. ఇందులో 24 మందికి చోటు కల్పించినట్లు తెలిపారు. ఉపాధ్యక్షులుగా రామకృష్ణ, ఢిల్లీ సుమంత్ కుమార్ రెడ్డి, ప్రభాకర్, మస్తాన్ భాష, ముని ,శోభ, జనరల్ కార్యదర్శులుగా లోకేష్ బాబు, శ్రీనివాసులు, ముని వెంకటప్ప, చంద్రబాబు, పురుషోత్తం రెడ్డి, తులసిమని, వెంకటేష్, కార్యదర్శులుగా దేశయ్య, బుజ్జి రెడ్డి, రామచంద్రప్ప, నరసింహులు, కరుణానిధి ,సుధాకర్ మూర్తి ,ఏకాంబరం, పలని లను నియమించినట్లు తెలిపారు.

క్షత్రియ ప్రీమియం లీగ్ విజేత పి.సి.బి జట్టు

విశాలాంధ్ర-చౌడేపల్లి : మండలం లోని గత మూడు రోజులుగా రాజులూరు వద్ద నారాయణ రాజు మెమోరియల్ గ్రౌండ్ నందు నిర్వహిస్తున్న కే.పి.యల్ కిక్రెట్ టోర్నమెంట్ లో భాగంగా హెూరాహెూరి గా జరిగిన మ్యాచ్ లో పి.సి.బి టీం విజేతగా నిలచింది. అదేవిధముగా పాపిశెట్టిపల్లికి చెందిన పి.యస్. హాక్స్ ద్వితియస్థానం,కే.వి.పి కింగ్స్ తృతియ స్థానం లో నిలచాయి.టోర్నమెంట్ లో భాగంగా పి.సి.బి కుర్రాళ్ళు టీం కు చెందిన పవన్ బెస్ట్ బ్యాట్స్ మెన్ గా,పి.యస్.పి.హాక్స్ ప్రేమ్ కుమార్ బెస్ట్ బోలర్ గా,పి.సి.బి. కుర్రాళ్ళు అఖిల్ ప్రతిభ చూపారు.మొదటి బహుమతిగా లక్షరూపాయలు,ద్వితియ బహుమతి డెబ్బై ఐదువేలు,తృతియ బహుమతి యాభైవేలు ,ఈ కార్యక్రమం లో యన్.భాస్కర్ రాజు,యన్ .శ్రీనివాస్ రాజు,యస్. పురుషోత్తం రాజు,యన్. సుబ్రమణ్యం రాజు,యన్.పురుషోత్తం రాజు,అనిల్.కే.శ్యామరాజు,శ్రీధర్ రాజు,వెంకటేష్ రాజు పలువులు క్షత్రియ ప్రముఖులు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకలో ప్రజలందరికీ సంక్రాంతి కానుకలు

విశాలాంధ్ర - గుడిపాల : చిత్తూరు నియోజక వర్గం, గుడిపాల మండలంలోని ప్రతి గడపకు జి జె యం ట్రస్ట్ సంక్రాంతి చిరు కానుకలు పంపిణి చేసింది, కానుకలలో బియ్యం, నూనె, బెల్లం, నెయ్యి, పెసరపప్పు నూతన సంవత్సర క్యాలండర్ లు ఉన్నాయి, మండలం లోని ప్రతి ఒక్క కుటుంబం ఈ సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకోవాలని సంకల్పించిన జి జె యం అధినేత మండలం లోని అన్ని కుటుంబాలకు అందించడం జరిగింది, గతం లో చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు నియోజకవర్గం మొత్తం పంచిపెట్టారు, అదేవిధంగా క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ కానుకలు అందించారు, ఓం శక్తీ భక్తులకు వస్త్రములు, మరియు ఓం శక్తీ దర్శన యాత్ర ప్రయాణమునకు ఉచిత బస్సు సౌకర్యములు కల్పించారు, కుల మత బేధాలు లేకుండా అందరి సమానంగా భావించి సేవలందిస్తున్నారు, నియోజక వర్గంలోని ప్రజలు అందరు జి జె యం ట్రస్ట్ అధినేత గురజాల జగన్ మోహన్ నాయడు నేడు జన్మదినం పురస్కరించుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి దీవించారు, తెలుగు దేశం పార్టీ అధిష్టానం పార్టీలో ఎటువంటి పదవి ఖరారు చేయక పోయిన తెలుగు దేశం పార్టీ పై ఉన్న అమితమైన అభిమానాతో ప్రజలకు చేరువైన గురజాలా జగన్ మోహన్ నాయడు, తెలుగు దేశం పార్టీ అధిష్టానం పార్టీలో గురజాలా జగన్ మోహన్ను చిత్తూరు అభ్యర్థిగా ప్రకటిస్తే ప్రజలందరూ కలిసి రాబోవు సార్వత్రిక ఎన్నికలలో అఖండ విజయంతో గెలిపించు కుంటామని గురజాల జగన్మోహనకు అవకాశం ఇస్తే ప్రజలకు మరింత సేవ చేస్తారని తమ ఆశాభావం వ్యక్తం చేసారు.

మిట్స్ కళాశాలలో భోగి సంబరాలు

విశాలాంధ్ర-మదనపల్లి :మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లిలో కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి ఆధ్వర్యంలో కళాశాల నందు భోగి పండుగను ఘనంగా జరుపుకున్నారు. భోగి మంట వేసి హిందూ మత విశ్వాసాల ప్రకారం, సూర్య భగవానుడు ధనస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశించే సమయాన్ని 'మకర సంక్రాంతి' అని ఈ పండుగను సరిగ్గా ఒక రోజు ముందు 'భోగి' పండుగను జరుపుకుంటారు అని కరెస్పాండెంట్ డాక్టర్ యెన్ విజయ భాస్కర్ చౌదరి అన్నారు. ఈ పవిత్రమైన రోజున తెల్లవారుజామునే నిద్ర లేచి భోగి మంటలు వేస్తారన్న విషయం మనందరికీ తెలిసిందే నని, ఈ సందర్భంగా విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం లో ఆర్ ఆర్ ఆర్ అకాడమీ ప్రెసిడెంట్ ద్వారకానాథ్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జూదం, కోడిపందెం ఆడుతున్న 17 మంది అరెస్ట్

విశాలాంధ్ర-మదనపల్లి :ఒక చోట జూదం మరొకచోట కోడిపందెం ఆడుతున్న 17 మందిని వేరువేరు ప్రాంతాల్లో మదనపల్లి తాలూకా పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల అరెస్టుకు సంబంధించి తాలూకా సిఐ ఎన్ శేఖర్, ఎస్ఐ రవికుమార్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మదనపల్లి మండలం బసినికొండ పంచాయితీ రామాచార్లపల్లికి సమీపంలోని గంగన్న గారి పల్లి వద్ద పెద్ద ఎత్తున జూదం ఆడుతున్న తొమ్మిది మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద 7450 నగదు సీజ్ చేసి నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్సై సీఐలు తెలిపారు, పసినికొండ పశువుల ఆసుపత్రి దగ్గర కోడిపందెం ఆడుతున్న పదిమందిని అరెస్టు చేసి 7500 నగదును సీజ్ చేసినట్లు సీఐ ఎం శేఖర్ ఎస్ఐ రవికుమార్ తెలిపారు. పట్టుబడిన జోతులను పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి విచారణ అనంతరం వారిపై ఏపీ గేమింగ్ ఆక్ట్ కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు.

రాజ్యాధికారం సాధిస్తేనే బడుగు బలహీన వర్గాలకు భవిష్యత్తు

రాజకీయ పార్టీ లు మరెంతో కాలం బడుగు బలహీన వర్గాలను మోసం చేయలేవు

అన్ని ఎన్నికల్లో ను స్వతంత్ర అభ్యర్థులుగా ఎన్నికల సంగ్రామంలో నిలబడతాం

ఆంధ్రప్రదేశ్ బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపకులు బోడెం రాజశేఖర్

విశాలాంధ్ర-మదనపల్లి :రాష్ట్ర, నియోజకవర్గం ప్రజలకు ఆంధ్రప్రదేశ్ బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపకులు బోడెం రాజశేఖర్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు అధికంగా వున్నామదనపల్లి నియోజకవర్గంలో ఏ రాజకీయ పార్టీ కూడ గుర్తించి స్థానం కల్పించలేదన్నారు. నేడు ఆర్థికంగా బలంగా వున్న వారికి, అండ దండలు వున్న వారికి మాత్రమే అన్ని పార్టీ లు పట్టం కడుతున్నాయన్నారు. సంఘసంస్కర్తలు, యువత, మేధావులు, విద్యావంతులను పక్కదో పటిస్తున్నారని ఆరోపించారు. ఈ పరిస్థితుల్లో బీసీ హక్కుల పోరాట సమితి నేరుగా ఎన్నికల్లో ప్రత్యక్షంగా పోటీ చేసేందుకు సిద్ధమవు తొందని ప్రకటించారు. ఉచిత పథకాలను ఎరగా చూపి మరెంతో కాలం బడుగు బలహీన వర్గాలను మోసం చేయలేరని హితవు పలికారు. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం అవసరం ఉందని చాటుతూ అవగాహన సదస్సు ల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురానున్నమని పేర్కొన్నారు. రాజ్యాధికారం సాధిస్తేనే బడుగు బలహీనవర్గాల భవిష్యత్తు బాగుంటుందన్నారు. ఇందులో భాగంగా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే ల తో పాటు భవిష్యత్తు లో స్థానిక సంస్థల ఎన్నికల్లోను పోటీ చేయడానికి తమ అభ్యర్థులు ముందుంటారని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ఇది వరకే అన్ని ప్రజా సంఘాలు, బడుగు బలహీన దళిత సామజిక వర్గాలతో పాటు ఉద్యమ నాయకులతో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. తమతో సహకరించే పార్టీలకు తాము సహకారం అందిస్తామని లేని పక్షంలో తమ అభ్యర్థులను స్వతంత్ర అభ్యర్థులు గా ఎన్నికల సంగ్రామం లో నిలువుతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులునాగినేని గోవిందు, ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి బోమ్మన పల్లి లక్ష్మన్న, నాయకులు వైవీ శేఖర్ నాయుడు, కొత్తూరు చిన రెడ్డెప్ప, అమానుల్లా, రామకృష్ణ, నారాయణ స్వామి, చంద్రయ్య, నాగేంద్ర, మల్లికార్జున, ఖాదర్ వల్లి, వెంకటరమణ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

కలికిరిలో కర్ణాటక టూవీలర్ చోరీ బండ్లు భారీగా విక్రయాలు

విశాలాంధ్ర-కలికిరి: కలికిరి మండల పరిధిలో భారీగా కర్ణాటక టూవీలర్ చోరీ బండ్లు విక్రయాలు జరిగినాయి , కలికిరి పోలీసు వారి సహాయంతో దొంగ బండ్లు విక్రయాలు అరికట్టడం జరిగింది . కలికిరి ఇందిరమ్మ కాలనీ వసి పెయింటింగ్ పనిచేసుకునే అతను దాదాపు 67 టూ వీలర్లు కర్ణాటక రిజిస్ట్రేషన్ తో ఉన్న టూవీలర్లను కలికిరిలో విక్రయాలు జరిపినదు కర్ణాటక పోలీసులు వీటిపై దృష్టి సాధించి కేసు నమోదు చేసి విచారించి కలికిరి ఇందిరమ్మ కాలనీకి చెందిన అతనిని పట్టుకొని 29 టూవీలర్లను కర్ణాటక పోలీసులు స్వాధీనపరుచుకున్నారు జరిగింది . పెయింటర్ ఫయాజ్ ఒక్కొక్క బండిని 15000 నుంచి 20వేల వరకు విక్రయాలు జరిగినాయి కలికిరి మండలంలో కర్ణాటక మరియు ఇతర రాష్ట్రాలు రిజిస్ట్రేషన్ ఉన్న బండ్లను కొనుగోలు చేసేముందు జాగ్రత్తగా ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా లేవా లేని వాటిని కొనకూడదని కలికిరి ఎస్సై రహీముల్లా తెలిపారు ప్రజలంతా దొంగ బండ్లు ఎక్కువగా చలామణి అవుతున్నాయి కాబట్టి అప్రమత్తంగా ఉండాలని కోరారు.

18న బాపట్లలో వీసీకే పార్టీ సదస్సు

- బూత్ కమిటీల ఏర్పాటుపై ఇంచార్జిలకు శిక్షణ

విశాలాంధ్ర-మదనపల్లి : రాబోయే ఎన్నికల్లో వీసీకే పార్టీ అభ్యర్థులు అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలకు పోటీ చేస్తున్న నేపథ్యంలో, బూత్ లెవల్ కమిటీల ఏర్పాటు, వారి పని యొక్క విధానంపై నియోజకవర్గ ఇంచార్జిలకు శిక్షణ ఇచ్చేందుకు ఈనెల 18వ తేదిన బాపట్లలో అవగాహనా సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్ నేడొక ప్రకటనలో తెలియజేశారు. వీసీకే పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ తోల్ తిరుమావళవన్ ఆదేశాల మేరకు చెన్నైలోని వీసీకే పార్టీ కేంద్ర కార్యాలయంలో, నిన్న - ఈరోజు రెండ్రోజుల పాటు హై లెవల్ కమిటీ మీటింగ్ జరిగిందని, వీసీకే పార్టీ చెంగల్ పట్టు ఎమ్మెల్యే బాబు, సెంట్రల్ ఆఫీస్ సెక్రటరీ బాలసింగం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.జె. విద్యాసాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్, రాష్ట్ర అధికార ప్రతినిధి య. గణపతి తదితరులు పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈసమావేశంలో ఆంధ్రప్రదేశ్ లో వీసీకే పార్టీ పోటీ చేయబోతున్న 6 పార్లమెంట, 50 అసెంబ్లీ నియోజకవర్గాలతో తొలి జాబితా రూపొందించి, వాటికి ఇంచార్జిలను నియమించినట్లు తెలిపారు. తొలి జాబితాలో ఎంపిక చేసిన 6 పార్లమెంట, 50 అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జిలకు బాపట్లలో "బూత్ లెవల్ కమిటీల ఏర్పాటు - వారి పని విధానం"పై ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు వీసీకే పార్టీ చెంగల్ పట్టు ఎమ్మెల్యే బాబు, సెంట్రల్ ఆఫీస్ సెక్రటరీ బాలసింగంలు హాజరౌతున్నట్లు శివప్రసాద్ తెలిపారు.

మామిడి తోటల్లో పచ్చి రొట్ట ఎరువులు

విశాలాంధ్ర-వీలేరు:అన్నమయ్య జిల్లా లో వ్యవసాయ సాగు విస్తీర్ణం లక్ష ఎకరాల్లో ఉంటే దాంతో సమానంగా దెబ్బై వేల హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగవుతున్నాయి. ఇందులో ప్రధానంగా బొప్పాయి 3500 హెక్టార్లలో , అరటి 6000 హెక్టార్లలో, నిమ్మతోటలు 1000 హెక్టార్లలో, జామున్ 750 హెక్టార్లలో, దానిమ్మ700 హెక్టార్లలో,ఇతరపంటలైన ఉసిరి,సీతాఫలం, ఖర్జురము, జామ, దోస, ఖర్బుజా, సపోటా, ఆరంజ్ మొదలైనవి సాగవు తున్నాయి. పండ్లలో రారాజు అయినా మామిడి మాత్రము గరిష్ఠంగా 32,000 హెక్టార్లలో రైతులు సాగుచేస్తున్నారు సాధారణంగా రైతులు పంట వేసే ముందు పంట దిగుబడి కోసం ఎన్నో ఎరువులు వేస్తుంటారు. ఈ విధంగా అధిక పంట దిగుబడి పొందడానికి ఎక్కువగా రసాయన ఎరువులను ఉపయోగించడం వల్ల పంట దిగుబడి క్రమంగా తగ్గిపోతుంది. ఇందుకు గల కారణం అధిక రసాయన ఎరువులు ఉపయోగించడం వల్ల నేల సారవంతం కోల్పోయి క్రమంగా పంట దిగుబడి తగ్గుతుంది.ఈ క్రమంలోనే రైతులు తక్కువ ఖర్చుతో అధిక లాభాలను పొందటానికి పచ్చిరొట్టల ఎరువులు ఎంతో అనువైనదని చెప్పవచ్చు.ఈ విధంగా పచ్చిరొట్ట ఎరువులు భూమిలో వేయడం వల్ల భూమి సారవంతం అవ్వడమే కాకుండా కలుపు మొక్కలను నిర్వహిస్తూ రైతులకు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడిని అందిస్తుంది. ముఖ్యంగా మామిడి పంటను సాగు చేసే రైతులు కాయల కోత అనంతరం 20 రోజులు విశ్రాంతినిచ్చి కొమ్మ కత్తిరింపుల అనంతరం అనుకూలమైన వాతావరణం అనగా వర్షం పడిన తరువాత పచ్చ రొట్ట ఎరువులు చల్లుకోవాలి ..ఈ పచ్చ రొట్టెను సాగు చేసి నెలన్నర రోజుల తర్వాత భూమిలో కలియ దున్నటం వల్ల భూమి ఎంతో సారవంతం అవుతుంది.ఎకరాకు 12-14 కిలోల విత్తనాలను పొలంలో చల్లుకోవాలి. 50 నుంచి 55 రోజులలోగా ఈ పంటను భూమిలో కలియదున్నాలి. ఈ విధంగా చేయటం వల్ల సేంద్రియ ఎరువులు అందులో ఉన్నటువంటి పోషకాలు మొక్కకు సరైన మోతాదులో అందుతాయి. అంతే కాకుండా కలుపు మొక్కల ఉధృతి కూడా తగ్గుతుంది.జనుము, జీలుగ, సిమ జీలుగ, పిల్లి పెసర, నీలి, అడవి నీలి (వెంపలి) వంటి వాటిని పచ్చి రొట్ట ఎరువుగా వాడుకోవచ్చు.

పచ్చి రొట్ట పంటల గుణ గణాలు: జీలుగ, సీమ జీలుగ: క్షార గుణం గల భూములు అంటే చౌడు భూముల్లో వేస్తారు. ఎకరానికి 10 నుండి 12 కిలోల విత్తనం ఇసుకతో కలిపి చల్లడంతో పొలం అంతా సమంగా పడుతుంది. దీనిని పూతదశలో కలియదున్ని ఎకరానికి 9నుండి10టన్నుల పచ్చి రొట్ట లభిస్తుంది.

కట్టె జనుము :అన్ని రకాల నేలల్లో సాగు చేయవచ్చు. పచ్చి రొట్ట గా, పశువుల మేతగా ఉపయోగించ వచ్చు. ఎకరానికి 12 నుండి 15 కిలోల విత్తనం చల్లుకోవాలి. ఎకరానికి 5 నుండి 6 టన్నుల పచ్చి రొట్ట లభిస్తుంది.

పిల్లి పెసర :దీనిని తేలిక, బరువైన నేలల్లో సాగు చేయవచ్చు. చౌడు భూముల్లో సాగుకు పనికి రాదు. ఎకరానికి 6 నుండి 8 కిలోల విత్తనం అవసరం. ఎకరానికి 3 నుండి 4 టన్నుల పచ్చి రొట్ట లభిస్తుంది.

నీలి, వెంపలి :ఇవి చాలా ప్రదేశాల్లో కలుపు మొక్కలుగా కనపడతాయి. వీటిని పచ్చి రొట్ట ఎరువులు గా వాడుకోవచ్చు . ఎకరాకు 8 నుండి 10 కిలోల విత్తనం సరిపోతుంది. అన్ని రకాల నేలల్లో వేసుకోవచ్చు

పచ్చి రొట్ట ఎరువు వలన ఉపయోగాలు: 1. పచ్చిరొట్ట పంటను పెంచడం వలన భూమిలో సేంద్రీయ పదార్థాలను పెంచుతోంది. దీనివలన భూమిలో నీటిని నిల్వ చేసుకునే స్వభావం పెరిగి భూభౌతిక ,రసాయనిక గుణములలో మార్పు తెచ్చుటకు దోహద పడుతోంది.

2.పచ్చి రొట్టె పంటలో సేంద్రీయ పదార్థం ఎక్కువగా ఉండటం వలన సూక్ష్మజీవులు విస్తారంగా వృద్ధిచెంది.భూసార ప్రక్రియను త్వరితంగా పెంపొందిస్తాయి.

3.చార భూములలో అనగా సమస్యాత్మక భూములలో పచ్చిరొట్ట ఎరువులు వాడడం వలన చౌడు విరిగి మొక్కలకు మంచి పోషకాలు అందించడానికి దోహదపడుతుంది.

4. రకరకాల పోషకాలను నాలుగు నుండి ఆరు వారాల లోపు స్థిరీకరించి మొక్కలకు లభ్యం కాని పోషకాలను కూడా అందించడం జరుగుతోంది.

5. నేలకోతను అరికట్టి ఉష్ణోగ్రతను అదుపులో ఉంచి రసాయనిక ఎరువుల మోతాదు కొంత వరకు తగ్గించి, నాణ్యమైన పంట పండించుకోవచ్చు.

6. మొక్కల వేరు వ్యవస్థ కు కావలసిన నత్రజని, ఆమ్లజని నీ అందుబాటులో ఉంచుతోంది.

7. జింకు,ఇతర సూక్ష్మ పోషక పదార్థాలలో లోపాలు సవరించబడతాయి

8. పచ్చి రొట్టె ఎరువులు పండించిన నేలలలో వేసిన పంటలు 15 శాతం వరకు దిగుబడి ఎక్కువగా ఉంటుంది మరియు నాణ్యత మెరుగ్గా ఉంటుంది.

జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు బోధిషా

గత సంవత్సరం మామిడి పంట అనుభవాలను దృష్టిలో పెట్టుకొని జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశాల్లో జిల్లా అధికారులను ఈఏడాది మొదటి నుండి మామిడి రైతులకు ఒకేసారి యాజమాన్య పద్ధతులపై అవగా హన కల్పించకుండా ప్రతి నెలా మామిడి తోటల్లో చేయవలసిన పనులపై అవగాహన కల్పించి 2024 మార్చి నెలలో ఎగుమతిదారులు, రైతుల సమా వేశాలు ఏర్పాటు చేసి రైతుకు ధర వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి.

జిల్లా వ్యవసాయ అధికారి,చంద్రా నాయక్

అన్నమయ్య జిల్లాలో రైతులు వరి, మామిడి పొలాలలో పచ్చ రొట్ట ఎరువుల కింద జనుము, జీలుగ, పిల్లి పెసర వంటి వాటిని వాడుతుంటారు. దీన్ని దృష్టి లో పెట్టుకొని జిల్లాలోని అన్ని మండలాలకు జనుము 1200 క్వింటాళ్ళు, జీలుగ 1500 క్వింటాళ్ళు, పిల్లిపెసర 150 క్వింటాళ్ళు మొత్తం కలిపి 2850 క్వింటాళ్ళు తెప్పించి జిల్లాలో ని ప్రతి ఆర్బికే పరిధిలో ఉంచడం జరిగింది. ప్రతి రైతు కూడా వరి పొలాల్లో, మామిడి తోటల్లో వీటిని పచ్చ రొట్ట ఎరువుగా వాడి అధిక దిగుబడులుసాధిస్తారనికోరుకుంటున్నామని పేర్కొన్నారు.

అన్నమాచార్య కళామందిరంలో

ఘనంగా శ్రీ గోదాకల్యాణం

---- ముగిసిన తిరుప్పావై ప్రవచనాలు ----

విశాలాంధ్ర-తిరుపతి : పవిత్రమైన ధనుర్మాసం ముగింపు సందర్భంగా తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో ఆదివారం శ్రీ గోదా కల్యాణం వైభవంగా జరిగింది. ధనుర్మాసంలో టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా గల 216 కేంద్రాల్లో నెల రోజుల పాటు ప్రముఖ పండితులతో తిరుప్పావై ప్రవచనాలు నిర్వహించారు. ముందుగా శ్రీ గోదాదేవి(ఆండాళ్), శ్రీరంగనాథస్వామివారి ఉత్సవర్లను వేదికపై కొలువుతీర్చారు. అనంతరం శాస్త్రోక్తంగా కల్యాణ ఘట్టం నిర్వహించారు. వేద పారాయణదారుల వేద పఠనం, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు గాత్రసంగీతం నడుమ స్వామి, అమ్మవార్ల కల్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీమతి ద్వారం లక్ష్మి సంగీత కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా తిరుపతికి చెందిన కుమారి భానుజ బృందం నిర్వహించిన నృత్య కార్యక్రమం ఆకట్టుకుంది. అన్నమాచార్య కళామందిరంలో ముగిసిన తిరుప్పావై ప్రవచనాలు టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో డిసెంబరు 17 నుంచి దాదాపు నెల రోజుల పాటు జరిగిన తిరుప్పావై ప్రవచనాలు ఆదివారం ముగిశాయి. తిరుపతికి చెందిన ప్రముఖ పండితులు శ్రీ చక్రవర్తి రంగనాథన్ ఇక్కడ తిరుప్పావై ప్రవచనాలు వినిపించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఎఫ్ఏసిఏఓ శ్రీ బాలాజి, ధార్మిక ప్రాజెక్టుల ఏఈవో శ్రీరాములు, సూపరింటెండెంట్ రామచంద్ర, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీ పురుషోత్తం, భక్తులు పాల్గొన్నారు.

సమాజ దార్శనికులు కవులు

అలరించిన సంక్రాంతి కవి సమ్మేళనం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కవులు, రచయితలు సమాజంలోని పలు అంశాల పట్ల దూరదృష్టితో ఆలోచించి రాసే దార్శనికులని విశ్రాంత ప్రిన్సిపాల్ లగడపాటి కిరణ్మయి అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఆదివారం ధూర్జటి రసజ్ఞ సమాఖ్య సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి యువశ్రీ మురళి అధ్యక్షతన సంక్రాంతి కవిసమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కిరణ్మయి మాట్లాడుతూ... తన తండ్రి లగడపాటి భాస్కర్ లేని లోటు పూడ్చలేమన్నారు. ఆయన రచనలు చిరస్మరణీయమన్నారు. తన తండ్రి పేరుతో ఇద్దరి సాహితీ వేత్తలకు ప్రతి యేటా సాహితీ పురస్కారం అందిస్తామని ప్రకటించారు. అనంతరం పలువురు కవులు సంక్రాంతి విశిష్టత గురించి, పతనమై పోతున్న సంస్కృతి, సామాజిక విలువలు, తెలుగు భాషా వైభవం వంటి అంశాలపై తమ స్వీయ కవితలు వినిపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రబాబు, వేదిక కార్యవర్గ సభ్యులు తీగల వెంకటయ్య, గురునాథం, గణేష్, బాలమునిి శివకుమార్, పెళ్ళకూరు సుబ్బారెడ్డి, కళాకారులు పిళ్ళారి బత్తినయ్య, సున్నపు లక్ష్మయ్య, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. కాగా ఈ కవి సమ్మేళనంలో అన్నపూర్ణమ్మ, చెంచు కృష్ణ పిళ్ళై, చేను వెంకటస్వామి, శంకరరాజు, షణ్ముగం,గాంధీ, తంగిరాల లక్ష్మీ ప్రసాద్, కస్తూరయ్య, జగన్నాథం, సహదేవుడు, మంజునాథ్ తో పాటు కార్యవర్గ సభ్యులు కవితలు వినిపించారు. అనంతరం శాలువా, పుస్తకంతో కవులను వేదిక ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

శ్రీసిటీ-వెంచర్ పరిశ్రమ సీఈఓకు

ఇంటర్నేషనల్ అచీవర్ అవార్డు

విశాలాంధ్ర- సత్యవేడు: శ్రీసిటీలోని వెంచర్ ఆటోమోటివ్ కూలింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ సీఈఓ శరవణన్ జానకిరామన్ ను ప్రతిష్టాత్మక యురేషియన్ బిజినెస్ సమ్మిట్ ఇంటర్నేషనల్ అచీవర్ అవార్డు వరించింది. ఇటీవల లండన్‌లోని హౌస్ ఆఫ్ కామన్స్‌లో జరిగిన యురేషియన్ బిజినెస్ సమ్మిట్‌లో శరవణన్కు అవార్డు ప్రదానం చేశారు. ఉత్తమ ఇంజనీరింగ్, నూతన ఆవిష్కరణల ప్రతిభకు గుర్తింపుగాఈ అవార్డు దక్కింది. అంతర్జాతీయ వాణిజ్యం,సహకారాన్ని ప్రోత్సహించడానికి వివిధ దేశాలకు చెందిన 100 మంది ప్రతినిధులను ఒకచోట చేర్చి చర్చించడమే యురేషియన్ బిజినెస్ సమ్మిట్ ముఖ్య ఉద్దేశ్యం. ప్రస్తుత సమ్మిట్ లో వ్యాపారం, విద్య, సాంస్కృతిక సంబంధాలపై సుదీర్ఘచర్చలతో పాటు ఉజ్వల భవిష్యత్తును రూపొందించడంలో ప్రపంచ భాగస్వామ్యాల ఆవశ్యకతను వక్తలు ప్రధానంగా ప్రస్తావించారు. దీంతో పాటు విశిష్ట సాధకులకు ప్రతిష్టాత్మక అవార్డుల ప్రదానం చేయడంతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో యునైటెడ్ కింగ్‌డమ్ పార్లమెంటు సభ్యుడు వీరేంద్ర శర్మ ముఖ్య అతిథిగా పాల్గొని, శరవణన్ జానకిరామన్‌కు అంతర్జాతీయ అచీవర్ అవార్డును అందజేశారు. ప్రతిష్టాత్మకమైన అవార్డును సాధించినందుకు శరవణన్ జానకిరామన్‌ను శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన ప్రకటనలో అభినందించారు. శ్రీసిటీకి ఇది గర్వకారణమని చెప్పారు. ఈ అవార్డు వెంచర్ పరిశ్రమ నాణ్యత, నిబద్ధతకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వడంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఇంజనీరింగ్ అభివృద్ధికి అందిస్తున్న సహకారానికి నిదర్శనంగా ఉపయోగపడుతుంది అని ఆయన పేర్కొన్నారు. కాగా, శరవణన్ జానకిరామన్ నాయకత్వంలో ఇంజనీరింగ్ ఆవిష్కరణలో అగ్రగామిగా వెంచర్ పరిశ్రమ మారింది. నాణ్యత, సామర్థ్యం, సాంకేతిక పురోగమనంలో కంపెనీని ముందంజలో ఉంచింది. వెంచర్ యొక్క శ్రీసిటీ ప్లాంట్‌లో అధునాతన భారీ ఇంజక్షన్ మోల్డింగ్ లను తయారు చేస్తారు. ఇందుకోసం 80 నుంచి 3000-టన్నుల సామర్థ్యం కలిగిన ఇంజెక్షన్ మోల్డింగ్ యంత్రాలను వినియోగిస్తారు. తయారీతో పాటు అవసర మైన సమగ్ర ఇంజనీరింగ్ సేవలను కంపెనీ అందిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 14,000 మంది ఉద్యోగులను కలిగివున్న వెంచర్ సంస్థ,దక్షిణాఫ్రికా, చైనా,ఆస్ట్రేలియా,భారతదేశం, మలేషియా, మెక్సికో, యుఎస్లలో పరిశ్రమలను నిర్వహిస్తోంది. ఆటోమోటివ్, ప్లాస్టిక్ పోతలే కాకుండా గ్లోబల్గా విమాన భాగాలు, నిర్మాణ, పునరుత్పాదక శక్తి తదితర వివిధ రకాల ఇంజనీరింగ్ సేవలకు సంస్థ విస్తరించింది.

శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో ఘనంగా భోగితేరు

విశాలాంధ్ర - తిరుపతి : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మొదటి రోజు ఆదివారం తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో భోగితేరు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సాయంత్రం శ్రీ ఆండాళ్ అమ్మవారు, శ్రీకృష్ణస్వామివారిని భోగితేరుపై కొలువుదీర్చి మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. జనవరి 15న మకర సంక్రాంతి సందర్భంగా ఉదయం సంక్రాంతి తిరుమంజనం చేపడతారు. ఉదయం 6.30 గంటలకు ఆలయం నుండి చక్రత్తాళ్వార్‌ను ఊరేగింపుగా కపిలతీర్థంలోని శ్రీ ఆళ్వార్ తీర్థానికి వేంచేపు చేస్తారు. అక్కడ చక్రస్నానం అనంతరం ఆస్థానం చేపడతారు. సాయంత్రం 5.30 నుండి రాత్రి 7 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారు మాడ వీధుల్లో భక్తులకు దర్శనమిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి శాంతి, ఏఈవో శ్రీ మునికృష్ణారెడ్డి, సూపరింటెండెంట్లు శ్రీ నారాయణ, శ్రీ మోహన్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు శ్రీ రాధాకృష్ణ, శ్రీ ధనుంజయ పాల్గొన్నారు.

బాబు రాకతో సందడి నెలకొన్న

నారావారిపల్లె

--- భారీ ఎత్తున స్వాగతం పలికిన తెలుగు తమ్ముళ్లు ---

విశాలాంధ్ర - చంద్రగిరి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్రాంతి పండుగ శుభ సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం సొంత గ్రామమైన నారావారిపల్లికి హెలికాప్టర్ ద్వారా చేరుకున్నారు. గ్రామానికి సమీపంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ నందు తెలుగు తమ్ముళ్లు భారీ ఎత్తున పుష్పగుచ్ఛాలు అందించి చంద్రబాబునాయుడు కి స్వాగతం పలికారు. చంద్రబాబు నాయుడు నాయకులు కార్యకర్తలకు అభివాదం చేస్తూ హెలిప్యాడ్ నుంచి స్వగృహం చేరుకున్నారు. చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షులు, చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి పుష్పగుచ్ఛం అందించి హారతి పట్టి ఆహ్వానించారు. చంద్రబాబు నాయుడు రాకతో నారావారిపల్లి గ్రామంలో సందడి చోటు చేసుకుంది రాష్ట్ర నలుమూలల నుంచే కాక తెలంగాణ కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుంచి కూడా భారీ ఎత్తున అభిమానులు తరలిరావడంతో తాకిడి ప్రారంభమైంది. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ కృష్ణారెడ్డి,తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, ఎనివి నాయుడు,పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి మురళి, రాష్ట్ర కార్యదర్శి బొమ్మన్ శ్రీధర్ హేమాంబరధరరావు స్థానిక నాయకులు తదితరులు కలిసి పుష్పగుచ్ఛాలు అందించి భోగి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా యువ నాయకుడు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కి నాయకులు యువత ఘన స్వాగతం పలికి పుష్ప గుచ్ఛాలు అందించారు. స్థానిక నాయకులు పులివర్తి వినీల్ మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ బాషా, తిరుపతి రూరల్ మండలాధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, సింగు సుధ లు బాబుకి పుష్ప గుచ్ఛాలు అందించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. నర్సింగాపురం నుంచి నారావారిపల్లి వరకు రహదారికి ఇరుపక్కల తెలుగుదేశం పార్టీ శ్రేణులు బాబుకు స్వాగతం పలుకుతూ భారీ కటౌట్లు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి వియ్యంకురాలు నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి తదితరులు ముగ్గుల పోటీలు,గ్రామీణ యువకులకు పలు క్రీడలు, పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు.